ప్రజాశక్తి

ఆదివారం 27 అక్టోబర్ 2024 | 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

పత్తి రైతు చిత్తు

- ఆంక్షలతో పెరిగిన ఇబ్బందులు
- కొనుగోలు కేంద్రాలపై మీనమేషాలు
- అయినకాడికి అమ్ముకుంటున్న దైన్యం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పత్తిరైతుల ఈ ఏడాది ఆదిలోనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం క్వింటాలుకు రూ.7521 మద్దతు ధర ప్రకటించినా రూ.6 వేల దాటి కొనేవారు లేరు. కొనుగోలు కేంద్రాల ప్రారంభంపై సిసిఐ మీనమేషాలు లెక్కిస్తోంది. అంతేగాక సిసిఐ ఆంక్షలను సాకుగా చూపి దళారులు పెద్ద ఎత్తున రంగ ప్రవేశం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వాతావరణంలో వచ్చిన మార్పులతో పత్తి నాణ్యత కొంత తగ్గిందంటున్నారు. ప్రధానంగా తేమ శాతం 12 శాతం మించకూడదని సిసిఐ నిబంధన విధించింది. అయితే ప్రస్తుతం 18 నుంచి 24 శాతం వరకు తేమ ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. దీంతో రైతులు పత్తిని ఆరబెట్టుకుని ఇళ్లలో నిల్వ చేసుకోవడం ఇబ్బందిగా మారింది. వేగంగా మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో ఎప్పుడు ఎండ వస్తుందో...ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని పరిస్థితుల్లో రైతులు తమ ఉత్పత్తులను కాపాడుకోవడానికి అష్టకష్టాలు పడుతున్నారు. రైతుల కష్టాలను ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో రైతుల కష్టాలను పరిశీలించి వారి గోడు వినే నాయకుడు లేరు. జిల్లాలో వ్యాపారుల చెప్పిందే వేదంగా మారింది. మద్ధతు ధర కొంత ఆశాజనకంగా ఉన్నట్టు కన్పిస్తున్నా అసలు ఆ ధరకు కూడా కొనే నాధుడు లేరు. ఉమ్మడి జిల్లాలో ఏటా 4.50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు విస్తీర్ణం ఉండేది. ఈఏడాది ఈవిస్తీర్ణం గణనీయంగా పడిపోయింది. గుంటూరు జిల్లాలో 53,500, పల్నాడు జిల్లాలో 1.65 లక్షల ఎకరాల్లో, బాపట్ల జిల్లా పరిధిలో ఐదు



వేల ఎకరాల్లోనే సాగు చేశారు. మొత్తంగా 2,23,500 ఎకరాల్లోనే సాగు చేశారు. సహజంగా విస్తీర్ణం తగ్గి ఉత్పత్తులు కూడా తగ్గినప్పుడు ధరలు పెరగాలి. కానీ ఈ ఏడాది ఆదిలోనే ధరలు బాగా తగ్గించారు. ఈఏడాది పెరిగిన ఖర్చులు,తగ్గిన దిగుబడులతో తమకు క్వింటాలు రూ.10 వేలు ధర ఉంటే తప్ప ఖర్చులు కూడా రావని మేడికొండూరుకు చెందిన రైతు శ్రీనివాసరావు తెలిపారు. ఈఏడాది ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి పెట్టామని ఇంకా కూలీలు ఖర్చు అధికంగా మారిందని తెలిపారు. ఎకరాకు కనీసం 10 క్వింటాళ్ల దిగుబడి వస్తే కొంత వరకు కోలుకుంటామని, ఇటీవల కురిసిన అధిక వర్షాలకు బాగా నష్టం వాటిల్లిందని తెలిపారు.

ఐదు కేంద్రాలు నోటిఫై చేశాం : జెసి

జిల్లాలో సిసిఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేసినట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ తెలిపారు. రైతులు ఈనెల 27వ తేదీ నుంచి తమ పేర్లు నమోదు చేయించుకుని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలుకు రూ.7521 అమ్ముకోవచ్చునని తెలిపారు. పత్తి రైతులు ఎవ్వరూ కూడా మధ్యవర్తులు, దళారుల వద్దకు వెళ్లవద్దని కోరారు. తమ నాణ్యమైన పత్తిని నోటిఫై చేసిన జిన్నింగ్ మిల్లుల వద్దకు వచ్చి విక్రయించుకోవాలన్నారు. జిల్లాలోని గుంటూరు మార్కెట్ యార్డు పరిధిలో రెండు, తాడికొండలో ఒకటి, పత్తిపాడులో ఒకటి, ఫిరంగిపురంలో ఒకటి నోటిఫై చేశారు. వీటిల్లో కోటేశ్వర కాటన్ ట్రేడింగ్ కంపెనీ పుల్లడిగుంట, విజయ వెంకటేశ్వర మిల్స్ మేడికొండూరు, శివసాయి మిల్స్ కోయవారిపాలెం, విజయ వెంకటేశ్వర కాటన్ మిల్స్ మేడికొండూరు , సాయి ట్రేడర్స్ పత్తిపాడు ఉన్నాయి.

ఏడు మిల్లుల్లో సిసిఐ కేంద్రాలు : పల్నాడు జెసి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆధ్వర్యంలో 7 జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చిలకలూరిపేట మార్కెట్ కమిటీ పరిధిలో శ్రీ వెంకట కృష్ణా ఎంటర్ ప్రైజెస్, ఉమా మహేశ్వర కాటన్, పిడుగురాళ్ల మార్కెట్ కమిటీ పరిధిలో లక్ష్మీ గణపతి కాటన్ మిల్, అమలింగేశ్వరా ఎంటర్ ప్రైజెస్, 2లో



అతిథుల నుండి ట్రోఫీని అందుకుంటున్న విజేతలు

గెలుపు కోసం తప్పుడు దారులను వెతకొద్దు

- ఆటుపోట్లను తట్టుకుని నిలబడితేనే లక్ష్యసాధన
- యువజనోత్సవాల ముగింపులో సినీహీరో, బిగ్‌బాస్ ఫేమ్ సయ్యద్ సోహైల్ ర్యాన్, శ్రీసత్య
- ఓవరాల్ ఛాంప్‌గా గుంటూరు హిందూ కాలేజీ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

జీవితంలో గెలుపోటములు సహజమని, విజయాన్ని సాధించే క్రమంలో తప్పుడు దారులు వెతక వద్దని సినీ హీరో. బిగ్ బాస్ ఫేమ్ సయ్యద్ సోహెయిల్ ర్యాన్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా మూడ్రోజులుగా జరుగుతున్న అంతర్ కళాశాలల యువజనోత్సవాలు శనివారంతో ముగిశాయి. విజేతలకు బహుమతులు అందజేసేందుకు ప్రత్యేక అతిధులుగా పాల్గొన్న సోహెల్



మాట్లాడుతున్నసయ్యద్ సోహైల్ ర్యాన్, శ్రీసత్య

మాట్లాడుతూ తాను జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని, తానెప్పుడూ సత్యం వైపే నిలబడతానని అన్నారు. జీవితంలో రాణించేందుకు అనేక ఇబ్బందులు ఉన్న తాను కష్టపడి ఇష్టంగా భావించే నటనపైనే ఎక్కువ దృష్టి సారిస్తానని చెప్పారు. ఈ క్రమంలో తనపై ఎన్నిసార్లు తప్పుడు ప్రచారాలు జరిగిన వాటిని లెక్కచేయ బోనన్నారు. సమాజంలో కొంత మంది మంచివారు మాత్రమే ఉన్నారని, ఎదిగే వారిని తొక్కేసే రోజుల్లో మనం 2లో

పెరుగుతున్న డయేరియా బాధితులు 2వ పేజీ

26న కలెక్టరేట్ల వద్ద ధర్నాలు

- రైతు ఆత్మహత్యలను రెట్టింపు చేసిన కేంద్రం
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య
- 8-15 తేదీల్లో సమస్యలపై ప్రచార ఆందోళనలు
- సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దేశంలో రాష్ట్రంలో వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలో ఉందని రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, ఇటువంటి పరిస్థితుల్లో కూడా ఏడాదికి రూ.2.50 లక్షల కోట్ల ఆదాయాన్ని రైతుల నుండి పారిశ్రామిక వేత్తలు కొల్లగొడుతున్నారని సిపిఎం రాష్ట్ర



నూతన కమిటీతో కృష్ణయ్య, విజయ్‌కుమార్

కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య విమర్శించారు. పల్నాడు జిల్లా 2లో

కాల్వలో దూకి ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య 2వ పేజీ

ఆర్డీ క్యాంప్ ఎంపికల్లో ఎన్ఇజి కేడెట్‌కు మూడో స్థానం



నిఖితను సత్కరిస్తున్న కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి కోటేశ్వరరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఈ నెల 16 నుండి 25వ తేదీ వరకు ఆంధ్ర - తెలంగాణ ఎన్‌సిసి డైరెక్టరేట్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఆర్డీ క్యాంప్ ఎంపికల్లో 1500 మంది కాడెట్స్ పాల్గొనగా నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్‌సిసి విభాగానికి చెందిన జూనియర్ అండర్ అధికారి పి.నిఖిత వ్యక్తిగత డ్రిల్ విభాగంలో తృతీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సునీల్ శనివారం తెలిపారు. నిఖితను కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, కళాశాల వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, సెక్రటరీ మిట్టపల్లి రమేష్‌బాబు అభినందించారు. ఎన్.సి.సి కాడేట్స్ అన్ని విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచేందుకు తర్ఫీదు ఇచ్చిన 23వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ సునీల్ గౌతమ్‌కు, అతని బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఏడాది ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పెరేడ్‌లో పాల్గొనేందుకు చేసే మొదటి దశ ఎంపికల్లో భాగంగా ఈ ఎంపికలు జరిగాయని కళాశాల ఎన్‌సిసి అధికారి మేడికొండ రాజేష్‌బాబు తెలిపారు.

కాల్వలో దూకి ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



ప్రజాశక్తి- మాచర్ల :వ కాల్వలో దూకి ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక పాత బజారుకు చెందిన ఫణి సిద్దేశ్వరచారి (17) పట్టణంలోని ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గురువారం నాడు ఓ విషయంలో మేనమామ మందలించగా సిద్దేశ్వరచారి ఆవేశంగా సైకిల్ తీసుకొని ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. సిదేశ్వరచారి కోసం బంధువులు వెతకగా కనిపించక పోవటంతో పట్టణ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సిద్దేశ్వరచారి నాగార్జున సాగర్ కుడి కాల్వ వైపు వెళ్ళినట్లు చూసిన వ్యక్తులు తెలపటంతో రెండ్రోజులుగా గాలిస్తుండగా శనివారం మధ్యాహ్నం మృతదేహం బుగ్గవాగు రిజర్వాయర్ వద్ద కనిపించింది. సిద్దేశ్వరచారి చిన్నతనంలోనే తల్లి చనిపోయింది. తండ్రి వేరే పెళ్లి చేసుకొని వెళ్లిపోవటంతో అతడ్ని మేనమామ ఉదయ్‌భాస్కర్ పెంచి చదివిస్తున్నాడు. చదువులో ఉన్నతంగా రాణిస్తూ 10వ తరగతిలో స్కూల్ టాపర్‌గా నిలిచాడు. ఇప్పుటి ఘటనతో కుటుంబసభ్యులు తీవ్ర విషాదంలోకి వెళ్లారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఏడు మిల్లుల్లో సిసిఐ కేంద్రాలు : పల్నాడు జెసి

(మొదటి పేజీ తరువాయి)

సత్తెనపల్లి మార్కెట్ కమిటీ పరిధిలో విజయ చైతన్య ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, లక్ష్మీ కాటన్ ట్రేడింగ్ కంపెనీ, మాచర్ల మార్కెట్ కమిటీ పరిధిలో శ్రీ లక్ష్మీ నరసింహ జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోళ్లు క్వింటాళ్‌కు కనీస మద్దతు ధర రూ.7521కు కొంటారని వివరించారు. రైతులు తమ పేర్లను రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాలుగా నిర్ణయించిన జిన్నింగ్ మిల్లులు వద్ద మధ్యవర్తులు, దళారులు వస్తే వారిపై చట్ట పరమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు సరికాదు : రైతు సంఘం

వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో సిసిఐ సెంటర్లు తెరవ కుండా కాటన్ మిల్లులలో కొనుగోలు చేయటం సరికాదని రైతుసంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు అన్నారు. జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల రైతులతో పాటు వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ముఠా కార్మికులు నష్టపోతారన్నారు. జిన్నింగ్ మిల్లులలో నాణ్యత పేరిట రైతులకు నిర్దేశించిన మద్దతు ఇవ్వకపోవచ్చన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో కొనుగోలు చేయడం వల్ల రైతులకు సరైన ధర దక్కడంతో పాటు ఆరబెట్టుకోవాలనుకున్న సందర్భంలో యార్డుల్లో అవకాశం ఉంటుందన్నారు. యార్డు అధికారులు పాలకవర్గం రైతులకు జవాబుదారీతనంగా ఉంటారని పేర్కొన్నారు. గతంలో మాదిరి ప్రధాన మార్కెట్ యార్డులలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

సరస్వతి సిమెంట్స్ భూముల పరిశీలన



ప్రజాశక్తి - దాచేపల్లి

పల్నాడు జిల్లా మాచవరం మండలంలోని సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూములను శనివారం స్థానిక తహసిల్దార్ క్షమారాణి, అటవీశాఖ అధికారి విజయలక్ష్మీ పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూములను రికార్డులను పరిశీలించామన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మొత్తంగా సరస్వతి సిమెంట్ ఫ్యాక్టరీ కి సంబంధించి మాచవరం మండలంలో1077.38 పట్టా భూములను ఫ్యాక్టరీ యాజమాన్యం గతంలో కొనుగోలు చేసిందని అన్నారు. మాచవరం మండలంలోని చెన్నై పాలెం గ్రామంలో 272.96 ఎకరాల భూమి,పిన్నెల్లి గ్రామంలో-93.79 ఎకరాలు, వేమవరం గ్రామంలో 710.63 ఎకరాలు భూమిని కొనుగోలు చేశారని ఆమె తెలిపారు. మొత్తం మాచవరం మండలంలో 1073.38 ఎకరాలు గ్రామ ప్రజలు వద్దనుండి సరస్వతి పవర్ యాజమాన్యానికి విక్రయించారు . ఈ భూముల్లో చెరువు భూములు గాని అటవీ భూములు గాని లేవని తెలిపారు. ఈ భూమిలో 821.44 ఎకరాలు పోర్టెడ్ చేశామని, మిగిలిన 255.94 ఎకరాలు పోర్టెడ్ చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వానికి సంబంధించి భూమి పిన్నెల్లి గ్రామంలో-2.87 ఎకరాలు, వేమవరం గ్రామంలో 1.44 ఎకరాలు, మొత్తం కలిపి-4.31 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు.

మాచవరం మండలం వేమవరం,రేవుల గడ్డ , చెన్నై పాలెం నుండి దాచేపల్లి మండలం తంగెడలో ఉన్న అటవీశాఖ భూముల హద్దులను శనివారం అటవీ శాఖ సిబ్బంది జి పిఎస్ ద్వారా పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సరస్వతి పవర్ సంస్థ భూముల్లో అటవీశాఖ భూములు కలిసి ఉన్నాయో లేదో అన్న విషయంపై అటవీ శాఖ సిబ్బంది పరిశీలించారు. అనంతరం అటవీశాఖ దాచేపల్లి సెక్షన్ డిఆర్ఓ విజయలక్ష్మి, ఎఫ్ బి ఓ వెంకటేశ్వరరావు, మనోజ్ కుమార్, సిబ్బందితో కలిసి భూముల హద్దులను పూర్తిగా పరిశీలించి నివేదికను ఉన్నత అధికారులకు పంపిస్తామని దాచేపల్లి సెక్షన్ డిఆర్ఓ విజయలక్ష్మి తెలిపారు.



బాలల హక్కులపై న్యాయసేవాధికార సంస్థ శిక్షణ



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

బాలల హక్కులపై పోలీసు అధికారులకు, బాలల సంక్షేమ అధికారులకు , ప్రత్యేక జువెనైల్ పోలీస్ యూనిట్స్ సభ్యులకు శనివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి. పార్థసారధి ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.లీలావతి ఈ శిక్షణ నిర్వహించారు.. పార్థసారధి బాలల హక్కులపై పోలీస్ అధికారులకు, బాలల సంక్షేమ అధికారులకు , ప్రత్యేక జువెనైల్ పోలీస్ యూనిట్స్ సభ్యులకు అవగాహన కలిగించారు.గుంటూరు డిఎస్‌పి డి.వి.సుబ్బారావు, పల్నాడు ఏఎస్‌పి లక్ష్మీపతి మాట్లాడుతూ స్పెషల్ జువెనైల్ చట్టం నిబంధనలను ఎలా అమలు చేయాలి, విచారణ ప్రక్రియలో పోలీసుల పాత్ర, ఆస్తులను స్వాధీన పరచుకోవటంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఎపిపి ఎస్.సుకుమార్ మాట్లాడుతూ అన్ని ప్రత్యేక జువెనైల్ పోలీస్ సమస్యలపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, దర్యాప్తు సమయంలో అధికారులకు సంబంధించి ట్రయల్స్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు డిసిపిఒ సిహెచ్.విజయ్‌కుమార్ పోలీస్ అధికారులు చట్టానికి వ్యతిరేకంగా ఉన్న పిల్లలకు సంబంధించి చేయాల్సిన, చేయకూడని పనుల గురించి వివరించారు. క్రాఫ్ సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ ఫ్రాన్సిస్ తంబీ జువెనైల్స్‌కి మద్దతు ఇచ్చే ఎన్‌జివోల పాత్రను తెలియజేశారు. సి.డబ్ల్యూ.సి.ఛైర్‌పర్సన్ ప్రమీల సంరక్షణ అవసరమైన పిల్లలకు చైల్డ్‌వెల్ఫేర్ పోలీస్ అధికారులు చైల్డ్‌ఫ్రెండ్లీ విధానాలను ఎలా అవలంబించాలో వివరించారు. నాల్గవ అదనపు సివిల్ జడ్జి వి.నవ్యశ్రీ 2015 ఆక్ట్, సుప్రీమ్ కోర్ట్ తీర్పులు , భారతీయ శిక్ష స్మృతిలోని నిబంధనలు తదితర అంశాలపై ప్రసంగించారు. నాల్గవ అదనపు జిల్లా జడ్జి ఆర్.శరత్‌బాబు జువెనైల్ జస్టిస్ బోర్డు గురించి మాట్లాడారు.

గెలుపు కోసం తప్పుడు దారులను వెతకొద్దు

(మొదటి పేజీ తరువాయి)

జీవిస్తున్నామని చెప్పారు. మంచిని బతికించాలని, అది విద్యార్థులు వల్లే సాధ్యమవుతుందని సూచించారు. పాజిటివ్‌గా ఆలోచించండి సమాజాన్ని సత్యం వైపు నడిపించండని పిలుపునిచ్చారు. ఎంజాయ్ చేయాలి కానీ ఇబ్బందులు కలగకుండా తోటి వారిని ఇబ్బంది పెట్టకుండా నడుచుకోవాలని అన్నారు. శ్రీసత్య మాట్లాడుతూ కొన్ని రకాల చేదు అనుభవాలు ఎదురైనా వాటిని తట్టుకుని నిలబడితేనే లక్ష్యాలు సాధించవచ్చని చెప్పారు. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యం, కళాత్మక దృష్టి ఆలోచన సరళి ఎంతో విలువైనదని పేర్కొన్నారు. వీసీ కె.గంగాధరరావు మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికి యూనివర్సిటీ ముందు వరుసలో నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో రెక్టర్ కె.రత్నషీ లామణి, రిజిస్ట్రార్ సింహాచలం, యువజనోత్సవాల కో-ఆర్డినేటర్ ఎస్.మురళీమోహన్, అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ పి.జాన్సన్, ప్రిన్సిపాళ్లు కె.వీరయ్య, సిహెచ్ స్వరూపరాణి, ఎన్‌వి కృష్ణారావు పాల్గొన్నారు.

ఓవరాల్ ఛాంపియన్ హిందూ కళాశాల : యువజన ఉత్సవాల్లో ఓవర్ ఆల్ ఛాంపియన్‌గా గుంటూరులోని హిందూ కళాశాల నిలిచింది. రన్నర్ స్థానాన్ని యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల సొంతం చేసుకుంది. ట్రోఫీలను సయ్యద్ సోహేల్ ర్యాన్, సత్య అందజేశారు.

26న కలెక్టరేట్ల వద్ద ధర్నాలు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులో గల సిపిఎం కార్యాలయంలో శనివారం సిపిఎం నరసరావుపేట మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి డి.శివకుమారి అధ్యక్షత వహించారు. కృష్ణయ్య మాట్లాడుతూ కార్మిక చట్టాలు రద్దుచేసి లేబర్ కోడ్‌లు తీసుకువచ్చి కార్మిక హక్కులను హరిస్తున్నారని, వ్యవసాయ వ్యవసాయాన్ని పూర్తిస్థాయిలో కార్పొరేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిన కుట్ర పన్నుతోందని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులు తగ్గిపోతున్నాయని చెప్పారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రగల్బాలు పలికిన బిజెపి కేవలం 20 లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేని అన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ఆత్మహత్యల్లో రెట్టింపు చేశారని దుయ్యబట్టారు. బిజెపిలో భాగస్వామ్యం అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విభజన హామీలు, పోలవరం, అమరావతి నిర్మాణం, రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణం కోసం రావలసిన నిధులను పోట్లాడి సాధించాలన్నారు. నవంబర్ 26న దేశ వ్యాప్తంగా 500 జిల్లాలలో పైగా రైతులు కౌలు రైతులు కార్మికులు కలిసి అన్ని కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ పెరిగిన ధరలకు వ్యతిరేకంగా వచ్చే నెల 8 నుండి 15వ తేదీ వరకు ప్రచార ఆందోళనలు చేస్తామన్నారు. అనంతరం సిపిఎం మండల కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా డి.శివకుమారి, సభ్యులుగా షేక్.సిలార్ మసూద్, మేడం ఆంజనేయులు, షేక్.రబ్బాని, కొమ్ముల నాగేశ్వరరావు, టి.పెద్దిరాజు ఎన్నికయ్యారు. సీనియర్ నాయకులు ఎవికె దుర్గారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయ నాయక్, నాయకులు కెపి మెటిల్డా దేవి, కె.రామారావు, కె.ఆంజనేయులు, ఇ.మస్తాన్‌రెడ్డి, ఇజ్రాయిల్, బి.పుల్లారెడ్డి, మహమ్మద్ ఖాసిం, కె.శేషయ్య, రాంబాబు, మస్తాన్‌వలి, సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

పెరుగుతున్న డయేరియా బాధితులు

ప్రజాశక్తి - దాచేపల్లి

స్థానిక అంజనాపురం కాలనీలో డయేరియా బాధితులు రోజురోజుకు పెరుగుతున్నారు. శనివారం కాలనీలోని ముగ్గురికి వాంతులు విరోచనాలు కావడంతో పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సను అందిస్తున్నట్లు డాక్టర్లు తెలిపారు. మరోవైపు కేసులు రోజు రోజుకు పెరుగుతూ ఉండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. శనివారం ఉదయం నుండి కాలనీకి చెందిన తమ్మిశెట్టి మాధవి, తమ్మిశెట్టి అశోక్, కొ్ట్ర అన్నమ్మను స్థానిక వైద్యశాలలో వైద్య సేవలు అందిస్తూ వారికి ఎప్పటికప్పుడు పరీక్షలు చేస్తున్నారు. వీరితోపాటు దేవళ్ళ రాకేష్, దేవళ్ళ శ్రీనివాసరావు ను జ్వరంతో బాధపడుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చికిత్స పొందుతున్నారు. కొట్ర అన్నమ్మను మెరుగైన వైద్య కోసం నర్సరావుపేటలోని ఏరియా వైద్యశాలకు తరలించారు. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం కొనసాగుతోంది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ షాహీనా

కాలనీలో ప్రజలందరూ ఎప్పటికప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కొని ఇంటి పరిసర ప్రాంతాలను, ఇంటిలోని ప్రతి గది కూడా శుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ షాహీనా సూచించారు. అవకాశం ఉన్నంతవరకు మనం తినే ఆహారం వేడిగా ఉండేలాగా చూసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలని, లేదా ప్యూర్ ఫైడ్ వాటర్ తాగాలని చెప్పారు. కాలనీలో వైద్య వైద్య శిబిరం కొనసాగుతోందని, ఎవరికైనా ఇబ్బందిగా ఉంటే వెంటనే అక్కడ ఉండే వైద్య సిబ్బందికి, లేదా దాచేపల్లి ప్రాథమిక వైద్యశాలకు రావాలని కోరారు.

పూర్తి అదుపులో డయేరియా : జిల్లా వైద్యాధికారి

దాచేపల్లిలో అతిసార తగ్గుముఖం పట్టిందని, ప్రస్తుత పరిస్థితులు పూర్తి అదుపులో ఉన్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి అన్నారు. డయేరియాతో ఆసుపత్రులకు చేరిన 17 మందిలో 16 మంది ఇప్పటికే కోలుకున్నారన్నారని, మిగిలిన వారి పరిస్థితి కూడా నిలకడగా ఉందని చెప్పారు. యుద్ధ ప్రాతిపదికన వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. ఆశా వర్కర్లు, ఎఎన్ఎం ల ద్వారా ఇంటింటి సర్వే చేయించి ప్రజల ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామన్నారు.


వృద్ధురాలిని మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తున్న కుటుంబీకులు

బిల్డింగ్ వర్కర్ల సమస్యలపై ఎమ్మెల్యే నసీర్‌కు వినతి

ప్రజాశక్తి-గుంటూరు

భవన నిర్మాణ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని, సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని తదితర సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్‌కు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఇసుకను ప్రజా ప్రతినిధులు దోచుకున్నారని మేము అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక పాలసీ తీసుకొచ్చి, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును కొనసాగిస్తామని కూటమి హామీ ఇచ్చిందన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అవుతున్నా నేటికీ హామీలు అమలు కాలేదన్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తామని కేవలం జిఎస్టి, సీనరేజీ చార్జీలు మాత్రమే వసూలు చేయాలని చెప్తున్నారని కానీ ఆచరణలో అది సాధ్యం కావట్లేదన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

యూనియన్ నగర గౌరవాధ్యక్షులు కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ట్రాక్టర్ ఇసుక రూ.4వేలు ఉంటే, ఇప్పుడు రూ.8వేలు పెట్టినా అందుబాటులో లేదన్నారు. ప్రభుత్వం సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కార్మికుల్ని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో టి.శ్రీనివాసరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.సత్యనారాయణ, యూనియన్ నగర తూర్పు, పశ్చిమ ప్రధాన కార్యదర్శులు దీవెనరావు, యస్.కె.ఖాసింవలి, కార్మికులు

కారు-బైకు ఢీకొని ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ : పట్టణ శివారు ప్రాంతంలోని ఖలీల్ రెస్టారంట్ సమీపంలో కారు బైకు ఢీకొన్న ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పిడుగురాళ్ళ నుండి చిన్నగార్లపాడు గ్రామనికి ద్విచక్ర వాహనంపై బిళ్ళ కోటేశ్వరావు, బత్తుల లింగాలు మరియు చల్లా నాగరాజులు వెళ తండగా అతివేగంతో రాంగ్ రూట్‌లో వస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ముగ్గరుకీ గాయాలయ్యాయి. స్థానికులు సాయంతో క్షత గాత్రులను 108 వాహనం ద్వారా పట్టణంలోని స్థానిక ప్రవైట్ వైద్యశాలకు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

నల్లరిబ్బన్లతో విధులకు 108 ఉద్యోగులు

ప్రజాశక్తి-గుంటూరు

సమస్యల పరిష్కారానికి 108 ఉద్యోగులు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా శనివారం గుంటూరు జిల్లాలో నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. ఏపీ 108 సర్వీసు కాంట్రాక్ట్ ఎంపాయీస్ యూనియన్ ఇచ్చిన డిమాండ్ నోటీసుపై యాజమాన్యం జరిపిన చర్చల్లో పలు ప్రధాన సమస్యలకు సానుకూల హామీ రాకపోవటంతో నవంబర్ 8 వరకూ నల్లరిబ్బన్లతో హాజరు కావాలని తీర్మానించారు. అందులో భాగంగా జిల్లాలోని ఉద్యోగులు నల్లరిబ్బన్లతో పాల్గొన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు రామకృష్ణ, బాబు తదితరులు పాల్గొన్నారు.



నల్లరిబ్బన్లతో హాజరైన ఉద్యోగులు

రేపటి మున్సిపల్ కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 28న ఉదయం 10 గంటలకు గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు పిలుపు నిచ్చారు. శనివారం యూనియన్ నాయకులు నగరంలోని పలు మున్సిపల్ మస్టర్ పాయింట్లలో ధర్నా కరపత్రాలు పంపిణీ చేశారు. గత సమ్మె హామీలు అమలు చేయాలని, సమ్మె కాలం జీతం, పండుగ కానుక వెయ్యి రూపాయలు ఇవ్వాలని, 90 రోజుల శానిటేషన్ డ్రైవ్‌లో కార్మికులకు పనిముట్లు ఇవ్వాలని, చెత్త తరలించే వాహనాలు రిపేర్లు చేయించాలని, వాటర్ వర్క్‌లో పనిచేసే కార్మికులకు టూల్‌కిట్స్, రక్షణ పరికరాలు ఇవ్వాలని, పార్కులలో పనిచేసే కార్మికులు చెట్లు కొమ్మలు కత్తిరించేందుకు పెద్దకత్తెరలు, కటింగ్ మిషన్లు ఇవ్వాలని, సెక్యూరిటీ సిబ్బందికి యూనిఫామ్ ఇవ్వాలని, తదితర సమస్యలపై ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమస్యలు పరిష్కరించని ఎడల సమ్మె తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు పూనేపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టు
E.P. 17/2024 in O.S. 4/2023

బిట్వీన్ :
గంటా ప్రభాకరరెడ్డి .... డి.హెచ్.ఆర్.
మరియు
ఏరువ రామాంజనేయ రెడ్డి .... జె.డి.ఆర్.
టు
To,
JDR : ఏరువ రామాంజనేయ రెడ్డి తండ్రి : పిచ్చిరెడ్డి, డోర్ నెం. 6-1-280/12, బ్లాక్ 6-1, శివ విగ్రహం సెంటర్, మెయిన్‌రోడ్డు, నరసరావుపేట పట్టణం మరియు మండలం, పల్నాడుజిల్లా.

సదరు పై నెంబరు డిహెచ్‌ఆర్ మీ పైన ఇ.పి. పిటీషన దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఇప్పటికే మీకు చాలాసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. సదరు పిటీషన్‌లో ఈ పేపరు నోటీసు ద్వారా పై కోర్టువారి ఎదుట ది. 22-11-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు హాజరు కాబడి మీకు గల ఆక్షేపనలు తెలుపుకోవలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.

యస్.జి.యస్.పి. నాగేశ్వరరావు,
అడ్వకేట్, నరసరావుపేట.
సెల్ నెం. 94441081262

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
I.P. No. 49/2022

బిట్వీన్ :
గుగ్గిలం విఘ్నేశ్వరరావు ..... పిటీషనర్
మరియు
పెద్దింటి శ్రీమన్నారాయణ చార్యులు ... రెస్పాండెంట్స్
To,
R6 : కొత్త బాజీ, తండ్రి: శంకరరావు, డోర్ నెం. 8-3-265, సత్తెనపల్లి రోడ్డు, నరసరావుపేట పట్టణం, పల్నాడుజిల్లా.
R7 : చందరం వెంకట్రావు, తండ్రి : సుబ్బారావు, డోర్ నెం. 8-3-265, సత్తెనపల్లి రోడ్డు, నరసరావుపేట పట్టణం, పల్నాడుజిల్లా.
R13 : పంతంగి శ్రీనివాసరావు, తండ్రి: వెంకటేశ్వర్లు, డోర్ నెం. సి4/282/15/ఎఫ్, వినుకొండ రోడ్డు, డోర్ నెం. 16-1-237, విజయసాయి ఏజెన్సీస్, చిలకలూరిపేట రోడ్డు ఉత్తరం వైపు, నరసరావుపేట పట్టణం, పల్నాడుజిల్లా.
R16 : వూటుకూరి శ్రీనివాసరావు, తండ్రి : వెంకటేశ్వర్లు, డోర్ నెం. 2-3-4ఎ, పాత పట్టణం, డోర్ నెం. సి4/282/15/ఎఫ్, వినుకొండ రోడ్డు, డోర్ నెం. 16-1-237, విజయసాయి ఏజెన్సీస్, చిలకలూరి పేట రోడ్డు ఉత్తరం వైపు, నరసరావుపేట పట్టణం, పల్నాడుజిల్లా.
R33 : చిలంకూరి యోగేశ్వరరావు, తండ్రి : రామ కోటేశ్వరరావు, డోర్ నెం. 13-2-27, కుమ్మరి బజార్, నరసరావుపేట పట్టణం, పల్నాడుజిల్లా.
R45 : అట్లూరి నాగేశ్వరరావు, తండ్రి : బ్రహ్మానందం, డోర్ నెం. 3-11-18/1, పాతూరు, నరసరావుపేట పట్టణం, పల్నాడుజిల్లా.
R49 : పెండ్యాల శ్రీనివాసరావు, తండ్రి : బాలాజీరావు, డోర్ నెం. 3-7-23/82, ఐలబజార్, నరసరావుపేట పట్టణం, పల్నాడుజిల్లా.
R52 : మేడా ఉమామహేశ్వరరావు, తండ్రి : రంగారావు, డోర్ నెం. 145, ఆంజనేయస్వామి గుడి దగ్గర, నరసరావుపేట పట్టణం, పల్నాడుజిల్లా.
R55 : కొల్లి వెంకటప్పయ్య, తండ్రి : రాఘువులు, MP50/95/1F రామిరెడ్డిపేట, నరసరావుపేట పట్టణం, పల్నాడుజిల్లా.
R56 : అట్లూరి అయ్యప్ప, తండ్రి: శంకరరావు, MP74/172/4F పాత పట్టణం, నరసరావుపేట పట్టణం, పల్నాడుజిల్లా.
R57 : నాదెండ్ల రాధాకృష్ణమూర్తి, తండ్రి : రామశంకరరావు, కేరాఫ్ సన్నిధి రామ కోటేశ్వరరావు, శివాలయం గుడి వెనుక, పాతూరు, నరసరావుపేట పట్టణం, పల్నాడుజిల్లా.
R58 : అర్వపల్లి హనుమంతరావు, తండ్రి : సుబ్బారావు, మెయిన్‌రోడ్డు, సాతులూరు గ్రామం, నాదెండ్ల మండలం, చిలకలూరిపేట పట్టణం, పల్నాడుజిల్లా.
R59 : పులి రాజారెడ్డి, తండ్రి: శంకరరెడ్డి, శివ విగ్రహం దగ్గర, మెయిన్‌రోడ్డు, నరసరావుపేట పట్టణం, పల్నాడుజిల్లా.
R67 : తులబందుల కృష్ణ, తండ్రి : వెంకట్రావు, డోర్ నెం. 8-655, హేమలత ఆయిల్ ట్రేడర్స్, ఫ్లవర్ మార్కెట్ సెంటర్, మంగళగిరి పట్టణం, గుంటూరుజిల్లా.

సదరు పై నెం. ఇన్‌సాల్వెన్సీ పిటీషన్‌లో రెస్పాండెంటులకు పిటీషనర్ బాకీలు చెల్లించలేని పరిస్థితులలో వుండి సదరు పిటీషన్ దాఖలు చేసినందున సదరు ఇన్‌సాల్వెన్సీ పిటీషన్‌లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున చివరిసారిగా పేపరు ప్రకటన ద్వారా నోటీసులు పంపించమని శ్రీ కోర్టువారు ఆర్డరు వేసినారు. కావున ది. 19-11-2024న ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనిచో మీకు పరోక్షంగా తీర్పు చెప్పబడును.

ఇట్లు
యస్.జి.యస్.పి. నాగేశ్వరరావు,
అడ్వకేట్, నరసరావుపేట.
సెల్ నెం. 94410 81262

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) : TENALI
I.A. No. 452/2024 IN O.S. No. 26/2022

Between :
Bommaganti Vijayalakshmi ...Petitioner
AND
Kollimarla Chandra Mohan .. Respondent
To
R- Kollimarla Chandra Mohan, S/o. Madhusudana Rao, D.No. 2-1-46, Sivalayam Road, Ramalingeswarapet, Tenali, Guntur Dist.,

పై నెంబరు ఫైనల్ డిక్రీ I.A. No.452/2024 IN O.S. No.26/2022లో నీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను ఉద్దేశపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచూ ఇబ్బందులు కలుగజేయుచున్నందున నీకు సమనును ఈ ప్రకటన ద్వారా శ్రీ కోర్టువారు జారీ చేసి నీ హాజరు నిమిత్తము ఈ దావాను ది. 07-11-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరయి నీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేని యెడల సదరు దావాలోని I.A. No.452/2024 IN O.S. No. 26/2022 నీ పరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

వాయిదా తేదీ : 07-11-2024

రెడ్డి వెంకటేశ్వరరావు,
పిటీషనరు/వాది తరపు న్యాయవాది,
తెనాలి. సెల్ : 9849274463.

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.P. 52/2023

Gogineni Sarat Babu
S/o Satyanaraya, Duggirala .... Petitioner
ఎదిరి
Donthi reddy Omkareswara Reddy
and others .... Respondents
To,
R1) Donthireddy Omkareswara Reddy, S/o Muralidhar Reddy, Plot No. 418, Rohan Pride Apartment, Christian pet, Tadepalli.
R2) Vallemreddy Sivaleela, W/o Ramana Reddy, Flat No. 210, A Block, Sri Chakra Residency, Navodaya Colony, Tadepalli.
R3) Donthireddy Syamala Reddy, W/o Ramakoti Reddy, Flat No.210, A Block, Sri Chakra Residency, Navodaya Colony, Tadepalli.
R4) Donthireddy Sivarami Reddy, S/o Sambireddy, Plot No. 418, Rohan Pride Apartment, Christian pet, Tadepalli.
R5) T.Lalitha, W/o Ramireddy, Plot No. 412, Rohan Pride Apartment, Christian pet, Tadepalli.
R6) Thotakura Babu Rajendra Prasad S/o Late Venkateswara Rao, D.No. 7-23-48, East canal Road, Ganganammapet, Tenali.
R7) Ponnekanti Siva Ramakrishna @ Nagaraju, S/o not Known, R/o Giri Gyarage, Kakani Road, Mangalagiri.
R8) Tadisetty Naga Mahendra S/o Not Known, R/;o Near Mangalagiri Handlooms, Guntur-Vijayawada Highway service Road, B.S. Junior college Road, Mangalagiri.

పై నెంబరులో పిటీషనర్ మీపై సదరు కోర్టులో ఇన్‌సాల్వెంట్ పిటీషన్ దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది. 5-11-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 5-11-2024

కె.కె.రాంబాబు,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 9440438844.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయినటువంటి గుంటూరుజిల్లా, తెనాలి మండలం, జగ్గడగుంటపాలెం, డోర్ నెం.2-88/4 గ్రామ కాపురస్తుడు చింపిరి కోటేశ్వరరావు గారి కుమారుడు శివశంకర్ గారి వలన సంజాయిషీ పొంది తెలియ జేయునది ఏమనగా.

నా క్లయింటు గారి సోదరులైన చింపిరి జ్యోతి వరప్రసాద్ మరియు చింపిరి యుగంధర్ అను వారలు కొందరు వ్యక్తుల నుండి చేబదుళ్ళు, అప్పులు చేసి వారికి సంతకాలు చేసి పూర్తి చేయని చెక్కులు మరియు ప్రోనోట్లు ఇచ్చియున్నారని నాక్లయింటుకు తెలియ వచ్చినది. నాక్లయింటు సోదరులు చేసిన అప్పులకు గాని, చేబదుళ్ళకు గాని నాక్లయింటుకు ఎటువంటి సంబంధం లేదు. నాక్లయింటుకు, అతని సోదరులకు గత 7 సంవత్సరాలనుండి సంబంధ బాంధవ్యాలుగాని, రాకపోకలు ఎటువంటివి లేవు. నా క్లయింటు సోదరులు చేసిన అప్పులు, చేబదుళ్ళు విషయము ఇప్పటి వరకు నాక్లయింటు తెలియదని, సదరు అప్పులు ఇచ్చిన వారు గాని, చేబదుళ్ళు ఇచ్చిన వారు గాని, వారి మనుషులు గాని, నాక్లయింటును పోను చేసిన అడిగినను, ఒత్తిడి చేసి బెదిరించిన యెడల వారిపై నాక్లయింటు తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

జంధ్యాల శివ గణేష్
న్యాయవాది, తెనాలి
సెల్ : 7893096457

CHANGE OF NAME

I, **DERSE RAVI KIRAN** (Old Name), S/o. **Sundara Rao**, Resident of D.No. 3-147, GF-2, Lakshmi Residency, Polakampadu, Undavalli, Tadepalli Mandal, Guntur District - 522501, Andhra Pradesh. I have changed my name as **DARSI RAVI KIRAN** (New Name) S/o. **Sundara Rao**. Hereafter my name is known as **DARSI RAVI KIRAN** (New Name) S/o. **Sundara Rao.**

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) : TENALI
I.P. NO. 39/2024

BETWEEN :
Velagapudi Sai Babu, S/o. Tirupati Rao, D.No. 9-197, Angalakuduru, Tenali, Guntur Dist ...., Petitioner
AND
1. Vudata MadhavaRao, S/o. Anjaneyulu, D.No. 2-88-2, Jagadaguntapalem, Chinaravuru, Tenali Mandal, Guntur Dist.,
2. Chebrolu Sandeep, S/o. Venkata Sita Ramanjaneyulu, D.No. 3-3-5/302, Gowtam Enclave, Bhavanarayanapet, Ponnuru, Guntur Dist.,
3. Jonna Koteswara Rao, S/o. Venkaiah, D.No.14-138/2, Kanagala, Cherukupalli Mandal, Bapatla Dist. .... . Respondents

పై నెంబరు I.P. లోని పిటీషనరు R-1 అయిన ఉడత మాధవరావును ఇన్సాల్వెంటుగా డిక్లర్ చేసి, ది. 15-05-2024న R-2 అయిన చేబ్రోలు సందీప్ గారి పేరుతో వ్రాసిన విక్రయ దస్తావేజు నెం. 7233/2024, పొన్నూరు యస్.ఆర్.ఓ. దస్తావేజును మరియు ది. 01-06-2024న R-3 అయిన జొన్న కోటేశ్వరరావు గారి పేరుతో వ్రాసిన విక్రయ దస్తావేజు నెం. 10615/2024, రేపల్లె యస్.ఆర్.ఓ. దస్తావేజును రద్దు పరిచి, సదరు దస్తావేజుల తాలూకు షెడ్యూలు ఆస్తిని కోర్టులో వేలం వేయించి తన సొమ్ము ఇప్పించమని కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైన అభ్యంతరములు ఉంటే తెలుపు కొనవలసినదిగా శ్రీ కోర్టువారు జనరల్ నోటీసు నిమిత్తం ది. 18-11-2024కి వాయిదా వేసినారు. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10.30 ని॥ లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ తరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టువారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 18-11-2024

రెడ్డి వెంకటేశ్వరరావు
పిటీషనరు తరపు న్యాయవాది,
తెనాలి, సెల్ : 9849274463

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్ నెం: 238/2021

తవనం క్రిష్ణారెడ్డి ...వాది
వర్సెస్
మందడి శివనారాయణ ...ప్రతివాది
టు,
మందడి శివనారాయణ,
తండ్రి: రామకోటయ్య, ఉద్యోగి,
పనిచేయు శాఖ: డి.డబ్ల్యు.ఎం.ఎ., అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్, నివాసం: డోర్ నెం: 102,
శివాజ్ నగర్ 1వ లైన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
ప్రస్తుత నివాసం: లక్ష్మిపురం, గుంటూరు సిటీ,
గుంటూరు జిల్లా.

పైన తెలిపిన ఓ.ఎస్. 238/2021 నందు ప్రతివాది అయినటువంటి మందడి శివనారాయణపై పై కోర్టు నందు పిటీషన్ దాఖలు చేసి పలుమార్లు బత్తా కట్టియున్నారు. అయిననూ ప్రతివాది కోర్టుకు హాజరు కాలేదు. దరిమిలా పై కేసును 13-11-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట నీవుగానీ, నీ తరపు లాయరు గారి ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 13-11-2024

మధిరె మల్లికార్జునరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఎం.వి.ఓ.పి. 43/2019

దుగ్గినేని వెంకట సుబ్బులు ...పిటీషనర్
వర్సెస్
ముచ్చా హనుమంతరావు మరియు
ఆరుగురు ఇతరులు ...రెస్పాండెంట్స్
టు,
ఆర్-3. తుమ్మపూడి పిచ్చిరెడ్డి, తండ్రి: సీతారామిరెడ్డి,
హిందూ, వయసు: 50 సం॥,
నివాసం: డోర్ నెం: 2-63, కంటెపూడి,
సత్తెనపల్లి టౌన్ మరియు మండలం,
గుంటూరు జిల్లా-522403.

పైన తెలిపిన ఎం.వి.ఓ.పి. 43/2019 నందు 3వ ప్రతివాది అయినటువంటి తుమ్మపూడి పిచ్చిరెడ్డిపై, పై కోర్టు నందు పిటీషన్ దాఖలు చేసి పలుమార్లు బత్తా కట్టియున్నారు. అయిననూ 3వ ప్రతివాది కోర్టుకు హాజరు పడియుండలదు. దరిమిలా పై కేసును 13-11-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ తేదీన శ్రీయుత కోర్టు వారి ఎదుట ఉదయం 10:30 గంటలకు నీవుగానీ, నీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరై ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 13-11-2024

మధిరె మల్లికార్జునరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.



అర్జీదారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

ఎస్సీ, ఎస్టీల ప్రత్యేక గ్రీవెన్స్‌కు 13 అర్జీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం ప్రతినెలా 4వ శనివారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్‌ను పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి అర్జీలను కలెక్టర్ పి.అరుణ్‌బాబు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు బదిలీచేసి సత్వర పరిష్కారానికి ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం పాల్గొన్నారు.

పాస్‌బుక్ ఉన్న రైతులకు ఓటు హక్కు

ప్రజాశక్తి - రెంటచింతల

నీటి సంఘాల్లో ఓటేయడానికి పాస్‌పుస్తకం ఉన్న రైతులు తహశీల్దార్ కార్యాలయంలో ఓటును నమోదు చేసుకోవాలని ఇరిగేషన్ ఏఈ సుధాకర్‌రావు సూచించారు. రెంటచింతల సెక్షన్‌లో ఆరు సాగినీటి సంఘాలున్నట్లు తెలిపారు. తుమ్మకోట, పసర్లపాడు, పాలువాయి, రెంటాల, రెంటచింతల, మిట్టగుడిపాడు సంఘాల్లో 12 మంది సభ్యులను ఎన్నుకున్న తర్వాత వారిలో ఒకరు అధ్యక్షుడు, మరొకరు ఉపాధ్యక్షుడిని ఎన్నుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ ఎన్నిక వచ్చేనెల 21న ఉంటుందన్నారు. డిసి-1 (డిస్ట్రిబ్యూషన్ కమిటీ) పరిధిలో నాలుగు సాగునీటి సంఘాలు, డిసి-2 పరిధిలో రెండు సాగునీటి సంఘాలు ఉన్నాయన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న ఇన్‌సెక్టర్ జాన్‌సైదా

దుకాణాలపై తూనికలు కొలతలు శాఖ కేసులు

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

మాచర్ల పట్టణంలోని బాణసంచా హోల్‌సెల్ దుకాణాలు, కిరాణా, చికిన్ షాపులపై తూనికలు కొలతులు శాఖ అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ జాన్‌సైదా ఆధ్వర్యంలో బాణసంచా షాపుల్లో తనిఖీలు చేసి నిబంధనలు విరుద్ధంగా ఉండటంతో మూడు షాపులపై కేసులు నమోదు చేశారు. కూరగాయల మార్కెట్ సెంటర్లోని ఆర్‌ఆర్ చికిన్ సెంటర్లో కిలోకు 150 గ్రాములు తేడా వుండటంతో కేసు నమోదు చేశారు. మరో చికెన్ సెంటర్లో కూడా కాటా తేడా వుండటంతో కేసు నమోదు చేశారు. కూరగాయల మార్కెట్లో కూడా తనిఖీలు జరిపి, ఆరు షాపులపై కేసులు నమోదు చేశారు.

గృహ సోలార్ విద్యుత్‌పై రాయితీ

ప్రజాశక్తి - పెదకూరపాడు : సోలార్ విద్యుత్‌పై స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు జరిగింది. విద్యుత్ నోడల్ ఆఫీసర్, సిఆర్‌డిఎ, బాపట్ల సర్కిల్ విద్యుత్ శాఖ ఈఈ తులసీరాం వివిధ అంశాలపై వివరించారు. గృహల్లో వినియోగించుకోవడానికి సోలార్ ప్యానెళ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీపై ఇస్తాయని చెప్పారు. సోలార్ విద్యుత్ వాడకం వల్ల బిల్లులు తగ్గుతాయన్నారు. కావాల్సిన వారు స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

విప్లవ జోహార్లతో బొల్లు శంకరరావు అంతిమయాత్ర

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివారావు తదితరుల నివాళి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

సిపిఎం సీనియర్ నాయకులు బొల్లు శంకరరావు అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన మండలంలోని బొప్పూడిలో శనివారం జరిగాయి. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఇతర నాయకులు, శ్రేణులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు బొల్లు శంకరరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంతాప సభకు సిపిఎం చిలకలూరిపేట పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ మానవతావాదమే కమ్యూనిస్టు సిద్ధాంతమని నమ్మిన వ్యక్తి శంకరరావు అని, కష్టాలను తీర్చడానికి, సమస్యల పరిష్కారానికి నిరంతరం మార్గాన్ని ఆలోచిస్తూ ఉండేవారని చెప్పారు. నియోజకవర్గంతోపాటు ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలోనూ రైతు సమస్యలపై సాగిన అనేక ఉద్యమాల్లో ఆయన క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఎంతో నిబద్ధదతో పాల్గొన్నారని చెప్పారు. నల్లమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు మాట్లాడుతూ రైతులతోపాటు సాధారణ ప్రజలూ ఇబ్బందులు పడకుండా ఉండడం కోసం ఓగేరు వాగు కరకట్ల నిర్మాణం కోసం సాగిన కృషిలో బొల్లు శంకరరావు కీలకంగా వ్యవహరించారని చెప్పారు. వాగు కింద భూముల పోయిన రైతులకు నష్టపరిహారం కోసం తీవ్రంగా కృషి చేశారన్నారు. రైతు పోరాటాల వల్లే రైతులకు అధిక నష్టపరిహారం వచ్చిందని గుర్తు చేశారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ మాట్లాడుతూ పార్టీ పనులను అకుంఠిత దీక్షతో చేసేవారని, ఎంతో క్రమశిక్షణగా మెలిగేవారని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు కాపు శ్రీనివాసరావు, పోపూరి సుబ్బారావు, నూతలపాటి కాళిదాసు, జగన్నాథమ్మ, సిపిఎం పెదనందిపాడు మండల కార్యదర్శి డి.రమేష్‌బాబు తదితరులు మాట్లాడుతూ బొల్లు శంకకరావు జీవితం ఆదర్శనీయమన్నారు. బొప్పూడిలో యువజన సంఘం మహాసభ జరిగిన నాటి సందర్భాలను గుర్తు చేసుకున్నారు. బొల్లు శంకర్రావు కుటుంబ సభ్యులు కర్లపూడి శ్రీనివాసరావు, పూసల హరిబాబు, దేవినేని శంకర్రావు మాట్లాడుతూ బొప్పూడిలో కమ్యూనిస్టు ఉద్యమం బొల్లు శంకరావు ఒక్కడితోనే ప్రారంభమైందని, ఒక్కడే అయినా వెనకాడకుండా పని చేశారని, అందర్నీ కలుపుకెళ్లేవారని చెప్పారు. ఈ 40 ఏళ్లలో ఆయన్ను చూసి ఎన్నో నేర్చుకున్నామన్నారు.

అనంతరం జరిగిన అంతిమ యాత్రలో సిపిఎం శ్రేణులు, ప్రజాసంఘాలు, వివిధ పార్టీల వారు భారీగా పాల్గొని విప్లవ జోహార్లర్పించారు. శంకరరావు పెద్ద కుమార్తె విజయ్ గౌతమి అంతిమ సంస్కారాలు నిర్వహించగా ఇలా గ్రామంలో గత 40-45 ఏళ్లలో మహిళలే అంత్యక్రియలు నిర్వహించడం తొలిసారని స్థానికులు చెబుతున్నారు. నివాళులర్పించిన వారిలో నాయకులు గద్దె చలమయ్య, ఏపూరి గోపాలరావు, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, జి.ఉమశ్రీ, కె.హనుమంతరెడ్డి, కె.తాత్విక్, జి.బాలకృష్ణ, టి.పెద్దిరాజు, జి.హరిబాబు, పి.భారతి, టి.ప్రతాపరెడ్డి, జె.శంకర్రావు, పద్మారావు, వెంకటేశ్వర్లు ఉన్నారు.



సంతాప సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, నాయకులు గద్దె చలమయ్య, నల్లమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్

అంతిమ యాత్ర



నల్ల బ్యాడ్జీలతో ఆరోగ్య మిత్రల నిరసన



ప్రజాశక్తి - వినుకొండ

డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న వైద్య మిత్రలు శనివారం నల్ల బ్యాడ్జీలతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద నిరసన తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాచర్ల బుజ్జి, కాకాని అప్పారావు మాట్లాడుతూ దసలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ ముందుకెళ్తామన్నారు. 18 ఏళ్ల నుండి చాలాచాలని జీతాలతో పని చేస్తున్నామని, కుటుంబాల పోషణ కష్టమవుతోందని అన్నారు. గత ప్రభుత్వం మోసం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వమైనా స్పందిస్తుందని ఆశించినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ మంత్రి చెప్పిన విధంగా ఇప్పుడున్న పథకాన్ని హెల్త్ ఇన్సూరెన్స్ పథకంలోకి తీసుకెళ్తే తాము నష్టపోతామని, తమ సర్వీస్ ఆధారంగా కాంట్రాక్టు విధానంలోకి మార్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కేడర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా 29వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిహెచ్.హనుమంతరావు, మహేశ్వరి, నాగలక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

ఆర్వోప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - వినుకొండ : స్థానిక సిద్ధార్థ నగర్‌లోని రాధా డిగ్రీ కళాశాలలో ఆర్వో ప్లాంట్‌ను కళాశాల కరస్పాండెంట్ కాకుమాను వెంకట రాధాకృష్ణమూర్తి శనివారం ప్రారంభించారు. పానుగంటి కోటేశ్వరరావు, సుశీల ఆర్థిక సహాయంతో దీన్ని సమకూర్చారు. పానుగంటి రామారావు, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె ఇస్మాయిల్ పాల్గొన్నారు.



కంటి సంబంధిత వ్యాధుల పట్ల నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : కంటి సంబంధిత వ్యాధుల పట్ల నిర్లక్ష్యం తగదని, 40 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఏడాదికి కనీసం ఒక్కసారైనా కంటి పరీక్షలు చేయించుకోవాలని నరసరావుపేట ఎంవి రెడ్డి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎల్ సృజన అన్నారు. పట్టణంలోని గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో శనివారం ఉచిత కంటి మెగా వైద్య శిబిరం నిర్వహించారు. 160 మందికిపైగా ఉపాధ్యాయులు, విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. కంటికి సంబంధించి పిల్లలు, పెద్దలు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. మితిమీరిన సెల్ ఫోన్ వినియోగం, టీవీ స్క్రీనింగ్ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. తగిన సమయం నిద్ర, పోషకాహారం, ఆకు కూరలు విరివిగా తీసుకోవడం ద్వారా చూపు సామర్థ్యం మెరుగుపడుతుందన్నారు.

సుదీర్ఘకాలం నిబద్ధతతో పని చేసిన విజయసారధి

ప్రజశక్తి-పిడుగురాళ్ల

స్థానిక మన్నెం పుల్లారెడ్డి జెడ్‌పి పాఠశాల ఉపాధ్యాయులు, యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుబ్బా విజయసారధి ఉద్యోగ విరమణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు హాజరైయ్యారు. ఎమ్మెల్యే మాట్లడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానంలో ఉండటానికి గురవు ముఖ్య కారణమన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైందని, విజయసారధి 36 ఏళ్లపాటు ఎంతో విద్యాసేవ చేశారని అన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై ఎంతగానో కృషి చేశారన్నారు. నవంబర్ 3వ తేదిన పిడుగరాళ్ళ పట్టణంలో యుటిఎఫ్ కార్యాలయం ఏర్పాటుకు స్థలం ఏర్పాటు చేస్తామని, భవనం నిర్మాణానికి సహకరిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో యుటిఎఫ్ అభివృద్ధికి విజయ సారధి విశేష కృషి చేశారన్నారు. 36 ఏళు ్లగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న విజయసారధి పిడుగురాళ్ళ పట్టణంలో 27 ఏళ్లు, జానపాడులో ఏడేళ్లు పనిచేశారని తెలిపారు. ఆయన కుటంబంలో సుమారుగా 20కి పైగా ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో తన విజయానికి మంచి సహకారం అందిచారన్నారు. ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ అభివృద్ధికి విజయసారధి ఎంతో కృషి చేశారని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేశారన్నారు. ఆయన సేవలు యుటిఎఫ్‌కు అవసరమన్నారు. విజయసారధి మాట్లాడుతూ వృత్తిలో తనకు తోడుగా ఉన్న ఉపాధ్యాయులకు, కుంటుబ సభ్యులకు, బంధు మిత్రులకు కృతజ్ఞతులు తెలిపారు.

ఉద్యోగ విరమణ సభలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే తదితరుల అభినందన



ప్రజాశక్తి
గుంటూరు
5
ఆదివారం 27 అక్టోబర్ 2024



వర్సిటీలో ముగిసిన ఎన్ఐఆర్ఎఫ్ కమిటీ పర్యటన

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఎన్ఐఆర్ఎఫ్ ఎక్స్పర్ట్ కమిటీ పర్యటన శనివారంతో ముగిసింది. శనివారం కమిటీ సభ్యులు ఐక్యూఎసి, లైబ్రరీ ,హెర్బల్ గార్డెన్, బొటానికల్ గార్డెన్, ఇంక్యుబేషన్ సెంటర్, వెజిటేబుల్ గార్డెన్లను సందర్శించారు. లైబ్రరీలో ఆన్లైన్ జర్నల్స్ పరిశోధకులకు ఏ విధంగా యాక్సిస్బిలిటీ ఇస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఐక్యూఏసి , నాక్ ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకులు పొందేందుకు ఇచ్చిన నివేదికలను పరిశీలించారు. ఆ నివేదిక ఆధారంగా వర్సిటీ అధికారులకు పలు సూచనలు చేశారు. జాతీయ, అంతర్జాతీయ పరిశోధన ప్రాజెక్టుల అవకాశాలు రెట్టింపు చేసుకోవాలన్నారు. అధ్యాపకులు పరిశోధకులతో ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనల వైపు అడుగులు వేయాలని సూచించారు. శాస్త్ర సాంకేతిక రంగాల వైపు విద్యార్థులను పయనింపచేయాలని అందుకు అనుగుణంగా దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల ప్రవేశాలతో పాటు వారికి ఉన్న ఉద్యోగ అవకాశాలను కూడా ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని పేర్కొన్నారు. పర్యటన అనంతరం ఉపకులపతి ఆచార్య కె. గంగాధరరావు, రెక్టర్ ఆచార్య కె రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, ఐక్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణసత్య, ఇంజనీరింగ్ కళాశాలఅసిస్టెంట్ ప్రిన్సిపల్ డాక్టర్ గోపీ కృష్ణ , డాక్టర్ చంద్రమౌళి, ర్యాంకుల విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ పి రవి తదితరులు కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు.

మంగళగిరిలో క్లాప్ ఆటో డ్రైవర్ల ర్యాలీ

కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాల సంస్థ పరిధిలో పని చేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్లు తమ సమస్యలను పరిష్క రించాలని కోరుతూ, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేస్తున్నారు. అందులో భాగంగా శనివారం యూనియన్ ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలో కాంట్రాక్టర్, కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరస నగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్పొరేషన్ కార్యాల యం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చంగయ్య మాట్లాడుతూ గత ఐదు రోజులుగా కార్పొరేషన్ పరిధిలో 64 మంది ఆటో డ్రైవర్లు సమ్మె చేస్తున్నప్పటికీ కాంట్రాక్టర్ పట్టించుకో కపోవడం దారుణమన్నారు. కార్పొరేషన్ అధికారులు కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



పి బాలకృష్ణ మాట్లాడుతూ క్లాప్ ఆటో డ్రైవర్లు చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నారని, అవి కూడా సక్రమంగా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు.వారిని ఆప్కాస్ లో చేర్చి వారికి 24500 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ మాట్లాడుతూ ప్రతినిత్యం చెత్తలో ఉంటూ పనిచేస్తున్న ఆటో డ్రైవర్లకు వేతనాలు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ఇదేవిధంగా సమస్యను పరిష్కారం చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు మంగళగిరి పట్టణ అధ్యక్షులు వై కమలాకర్ రైతు సంఘం నాయకులు ఎం పకీరయ్య, సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి, క్లాప్ యూనియన్ నాయకులు రవి, తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు నాయకులు సుబ్రహ్మణ్యం సోదరి మృతి

నేత్రాలు, దేహం దానం చేసిన కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి-తెనాలి

సిఐటియు డివిజన్ కమిటీ నాయకులు ఎస్. సుబ్రహ్మణ్యం సోదరి సిద్దాబత్తుని రమాదేవి((49) అనోరోగ్యంతో శనివారం మృతిచెందారు. ఈ సందర్భంగా ఆమె కళ్ళు, మృతదేహాన్ని దానం చేసేందుకు కుటుంబ సభ్యులు చొరవ చూపారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం రమాదేవి నేత్రాలను గుంటూరు అగర్వాల్ ఐ హాస్పిటల్‌కు దానం చేశారు. అలాగే మృతదేహాన్ని మంగళగిరి ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాలకు దానం చేశారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులను సిపిఎం, సిఐటియూ నాయకులు పరామర్శించారు. కార్యక్రమంలో సిపిఎం ఏరియా కమిటీకార్యదర్శి కె.బాబుప్రసాద్, షేక్ హుస్సేన్‌వలి, ములకా శివసాం బిరెడ్డి, ఎస్టీయు ఉపాధ్యాయ సంఘ నాయకులు బెన్హర్, ప్రజాచైతన్య వేదిక నాయకులు ఆర్.శివకృష్ణ, అమ్మ ఐ, ఆర్గాన్ డొనేషన్ ప్రమోటర్ ఎన్.నారాయణరావు పాల్గొన్నారు.



సిద్దాబత్తుని రమాదేవి (ఫైల్)



గౌరవ వందనం స్వీకరిస్తున్న భాష్యం రామకృష్ణ

క్రీడలు మానసిక వికాసానికి దోహదం

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థి దశలో క్రీడలు శారీరక దారుడ్యంతోపాటు మానసిక వికాసానికి దోహదపడతాయని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. శనివారం రింగ్‌రోడ్డులోని భాష్యం బ్లూమ్స్ సెకండరీ క్యాంపస్‌లో రెండోరోజు జరిగిన స్పోర్ట్స్‌మీట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రామకృష్ణ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించి ఎంచు కున్న రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. తొలుత చైర్మన్ రామకృష్ణ స్పోర్ట్స్‌మీట్, భాష్యం బ్లూమ్స్ జెండాలను ఆవిష్కరించి క్రీడాజ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఓపెన్ పరేడ్లో భాష్యం బ్లూమ్స్ విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం క్రీడల్లో గెలు పొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్ర మంలో భాష్యం విద్యాసంస్థల డైరెక్టర్ భాష్యం హనుమంతరావు, భాష్యం బ్లూమ్స్ ప్రైమరీ, సెకండరీ క్యాంపస్ ప్రిన్సిపాల్స్ కవిత, గిరిజారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. లలకార్యక్రమాన్ని భాష్యం బ్లూమ్స్ జెడ్ఓ వరలక్ష్మి పర్యవేక్షించారు.

తెనాలిలో హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభం

రాష్ట్రంలో క్రీడారంగానికి మంచిరోజులు : శాప్ ఛైర్మన్ రవి నాయుడు

ప్రజాశక్తి - తెనాలి

రాష్ట్రంలో క్రీడాకారులకు మంచి రోజులు రానున్నాయని, క్రీడా కారుల భవిష్యత్తుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు చెప్పారు. స్థానిక చెంచుపేట డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో శనివారం ఏపీ అండర్ 14 అంతర్ జిల్లాల హ్యాండ్ బాల్ పోటీల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీల సందర్భంగా క్రీడాకారులు ఆయనకు క్రీడావందనం చేశారు. రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యారావు తో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించిన శాప్ చైర్మన్ మాట్లాడుతూ క్రీడాకారులకు ఎంతో ప్రయోజనకరంగా ఉండేలా ప్రభుత్వం త్వరలో స్పోర్ట్స్ పాలసీలను కూడా ప్రకటించబోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగానికి పెద్దపీట వేస్తుందని, ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు, సదుపాయాల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లోనూ కెవికెలు, ఇండోర్ స్టేడియంలు, అవుట్‌డోర్ స్టేడియంలు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంల నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, కేంద్ర ప్రభుత్వం కూడా ఖేలో ఇండియా పేరుతో క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు మాట్లాడుతూ క్రీడల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. మంచి లక్ష్యంతో పనిచేసే రవినాయుడును శాప్ చైర్మన్‌గా నియమించడమే ఇందుకు నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు ప్రోత్సహిస్తుందన్నారు. అలాగే క్రీడలతో, క్రీడాకారులతో దేశానికి కూడా గౌరవం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఈవో శాంతకుమారి, డీఎస్డీఓ నర్సింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, ఎంఈవో ఎం లక్ష్మీనారాయణ, పోటీల నిర్వాహకులు కరీముల్లా , అబ్జర్వర్ శివప్రసాద్, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి ప్రణీత్ పాల్గొన్నారు.



క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న రవి నాయుడు

వరల్డ్ స్ట్రోక్ కాంగ్రెస్‌లో లలిత హాస్పిటల్‌కు డైమండ్ అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

అబుదాబీలో అక్టోబర్ 23 నుండి 26వ తేదీ వరకూ జరిగిన 16వ వరల్డ్ స్ట్రోక్ కాంగ్రెస్- 2024కు లలిత హాస్పిటల్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ న్యూరో సైన్స్ హెచ్ఒడి డాక్టర్ పి.విజయ పాల్గొని రికరెంట్ బ్రెయిన్ స్ట్రోక్‌కు గల కారణాలపై పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. ఈ పరిశోధనలో 25 శాతం మందికి రెండు, మూడుసార్లు పక్షవాతం సంభవిస్తున్నట్లు గమనించామన్నారు. దీనికి జీవితాంతం తీసుకోవాల్సిన యాంటీథ్రాంబోటిక్ ఔషధాలను మానేయటమే కారణం అని తెలిపారు. ధూమపానం, మద్యం మానేయకపోవటం, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించకపోవటం కూడా కారణం అన్నారు. భారతీయులలో 60 శాతం మంది స్ట్రోక్‌లకు ఇంట్రాక్రానియల్ అథెరోస్కెర్లోటిక్ డిసీజ్ కారణమని, ఈరకం పక్షవాతానికి ప్రత్యేక మందులు కొన్నిసార్లు ఆంజియోప్లాస్టీ లేదా స్టెంటింగ్ చేయాల్సి ఉంటుందని డాక్టర్ విజయ తెలిపారు. వరల్డ్ స్ట్రోక్ కాంగ్రెస్‌లో లలిత హాస్పిటల్ వరుగా నాలుగో సంవత్సరం కూడా డైమండ్ అవార్డులు సాధించినట్లు చెప్పారు. పక్షవాతం రోగులకు ఉత్తమ చికిత్స అందించటంలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ ఏంజిల్స్ ఇనిషియేటివ్ ద్వారా అందుకున్నారని, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన కొన్ని కేంద్రాలలో మా కేంద్రం కూడా ఒకటన్నారు. డాక్టర్ విజయ అబుదాబీలోని క్లీవ్ ల్యాండ్ క్లినిక్‌ను సందర్శించి, అక్కడి న్యూరో సైంటిస్టులతో అత్యాధునిక సాంకేతికతల గురించి చర్చించారు.



అవార్డు పత్రాలతో డాక్టర్ విజయ



అబ్బురపరిచిన ఇంద్రజాల ప్రదర్శనలు

కట్టిపడేసిన ఆదినారాయణ మహేంద్రజాలం

రెండున్నర గంటలు సంభ్రమాశ్చర్యాలకు గురైన విద్యార్థులు

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో తాడేపల్లి నెహ్రూ సెంటర్లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఆర్ ఆదినారాయణ బృందం, మెజిషియన్లు గాజుల పిచ్చయ్య, ఆర్ అరుణబాబు, నాగజ్యోతితో జరిగిన ఇంద్ర జాల ప్రదర్శన విద్యార్థులు, ఉపాధ్యాయులను అబ్బుర పరి చింది. రెండున్నర గంటల పాటు విద్యార్థినీ విద్యార్థులను ప్రదర్శనలు సంబ్రరమాచర్యాలతో ముంచె తాయి. ఓ యువతిని ఇనిపెట్టిలో బంధించి, పెట్టుకున్నా రంధ్రాల ద్వారా కత్తులతో పొడిచి, మరలా అదే పెట్టాను అందరి ముందు తెరచి ఎటువంటి గాయాలు లేకుండా యువతిని బయటకు తీయటం, యుద్ధాలు వద్దంటూ సందేశమిస్తూ శాంతికపోతాలను ఖాళీ పెట్టిలో నుండి తీయడం, వందలాది మందికి ఖాళీ సంచని చూపించి, అంతలోనే 500 రూపాయలు నోట్లు అందులో నుంచి తెప్పించడం ఆశ్చర్యాన్ని గురైంది. సహజ సంపదలు గల భారతదేశమంటూ ఓ కాళీ బిందెనుండి నీరు ఖాళీ చేసిన వెంటనే మరల నీరు వచ్చే విధంగా చేసిన ప్రదర్శన మెప్పించింది. ఓ టేబుల్ పై చిన్న పాపను పడుకోబెట్టి తర్వాత ఏ ఆధారం లేకుండా ఆ పాప గాలిలో నిలబడే విధంగా చేసిన ట్రిక్ ఆలోచింపజేసింది. ఓ యువతి ని నడుము వరకు కూర్చోబెట్టి ఎముకే లేదన్నట్లు శరీరాన్ని అటూ ఇటూ తిప్పటం వహ్వా అనిపించింది. 30 ఏళ్ల యువతిని పెద్ద పెట్టెలో పడుకోబెట్టి పెట్టే చుట్టూ ఉన్న బెజ్జల్లో కత్తులతో పొడిచి, అనంతరం పెట్టే పై తెలుపు తీసి ఆ యువతని ఎటువంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయటకు తీసుకురావడం ఉపాధ్యాయులను సైతం ఇది సాధ్యమైనా అని ఆలోచింపజేసింది. పొడవాటి కత్తిని నోట్లో పెట్టుకుని పిడి వరకు పొట్టలోనికి పోనీయటం, మండే కర్పూరాన్ని నోట్లో వేసుకొని మింగేయటం, కోడిగుడ్డు లోంచి పూల వర్షం కురిపించడం, విద్యార్థిని మెడ చుట్టూ చెక్కతో బిగించి, కత్తిని ఆమె మెడలోకి ఇటువైపు నుంచి ఎటువైపుకు దించటం, లాంటి ఇంద్రజాల ప్రదర్శనలు ఆధ్యంతము ఆకట్టుకున్నాయి. కళ్ళకు గంతలు కట్టుకొని ఎనిమిది వందల మంది విద్యార్థులు కూర్చొని ఉన్నచోట ఓ విద్యార్థి తలపై ఉన్న టమాటాను కత్తితో పొడిచి, తిరిగి వేదిక మీదకు రావటం ప్రదర్శన అన్నిట్లో కంటే హైలెట్‌గా నిలిచింది.





మంత్రాలు తంత్రాలు ఏమీ లేవు

మంత్రాలు తంత్రాలు లాంటివి సమాజంలో ఏమీ లేవని మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి సుబ్బారెడ్డి తెలిపారు. తాడేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో మ్యాజిక్ ప్రదర్శనను ఆయన ప్రారంభిస్తూ మాట్లాడారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని బాబాలు చేసేవన్నీ మోసాలైనని స్పష్టం చేశారు. మానవ శక్తి, శ్రమకు మించింది మరేదీ లేదన్నారు. ఎం టి యం సి బాలోత్సవం ద్వారా విద్యార్థిని విద్యార్థుల్లో సజనాత్మక శక్తి పెంచడానికి బాలోత్సవంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల్లో సమాజం పట్ల అవగాహన పెంచడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న బాలోత్సవం మరియు ఇంద్రజాల నిర్వాహకులను అభినందించారు.

కాల్వలో గల్లంతైన రైతు మృతి

ప్రజాశక్తి - తెనాలి : కొమ్మమూరు కెనాల్‌లో ప్రమాదవశాత్తూ గల్లంతైన రైతు మృతదేహం శనివారం సంగం జాగర్లమూడి వద్ద లభ్యమైంది. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని గుర్తించడంతో పోలీసులు మతదేహాన్ని వారికి అప్పగించారు. రూరల్ గ్రామం కొలకలూ రుకు చెందిన రైతు గమిడి ఏడుకొండలు (58) శు క్రవారం సైకిల్ పై ఎరువుల బస్తాలను తీసుకుని పొలం వెళు తూ, గ్రామంలోని పశువైద్యశాల సమీపంలో ఉన్న కాలిబాట వంతెన దాటుతుండగా ఎరువులు బస్తాలు జారి కాలువలో పడటం, ఒక బస్తా కాలువ అంచుకు చేరటంతో దానిని లాగే ప్రయత్నంలో కాలువలో పడి, నీటి ఒరవడికి ఏడుకొండలు కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే.

హాస్టల్ విద్యార్థులతో న్యాయమూర్తుల భోజనం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లను న్యాయమూర్తులు శనివారం తనిఖీ చేశారు. సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాసరావు, సత్తెనపల్లి ప్రధాన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తౌషిద్ హుస్సేన్ ఈ తనిఖీలు చేపట్టారు. బెల్లంకొండ, పాపాయపాలెం, రాజుపాలెం, సత్తెనపల్లి పట్టణంలోని రైల్వేగేటు వద్ద ఉన్న రెండు హాస్టళ్లను, పార్క్ వద్ద ఉన్న హాస్టల్‌ను, వెంకటపతి కాలనీలో, వాసవి నగర్ దగ్గరలో ఉన్న హాస్టళ్లను వారు సందర్శించారు. అక్కడ ఉన్న సదుపాయాలపై వివరాలు అడిగారు. బెల్లంకొండలో విద్యార్థులతో కలిసి కలసి భోజనం చేశారు. కొన్నిచోట్ల స్లాబ్ పెచ్చు ఊటాన్ని గమనించిన న్యాయమూర్తులు పలు



సూచనలు చేశారు. కార్యక్రమంలో న్యాయవాది బిఎల్.లక్ష్మీకోటేశ్వరరావు, పారా లీగల్ వాలంటీర్ షేక్ సుభాని పాల్గొన్నారు.



వికలాంగులకు గుడ్‌హార్ట్ దివ్యాంగుల సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో నిత్యావసరాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గుడ్ హార్ట్ దివ్యాంగుల సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో 20 మంది వికలాంగులకు 11 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేసినట్లు గుడ్‌హార్ట్ దివ్యాంగుల సోషల్ సర్వీస్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, నరసరావుపేట నియోజకవర్గ వికలాంగ హక్కుల పోరాట సమితి (విహెచ్‌పిఎస్) అధ్యక్షులు పట్టెం పవన్‌కుమార్ తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని ఎస్‌ఎస్‌ఎన్ కళాశాల సమీపంలో గల విహెచ్‌పిఎస్ కార్యాలయంలో పేద వికలాంగులకు నిత్యావసరాలు పంపిణీ చేశామన్నారు. ఎంఆర్‌పిఎస్, విహెచ్‌పిఎస్ వ్యవస్థాపకులు మందా కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. రానున్న రోజుల్లో తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరింత మందికి నిత్యావసరాలు పంపిణీతో పాటు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. దివ్యాంగులకు వైకల్య శాతాన్ని బట్టి పింఛను రూ.6 వేలు నుండి రూ.10 వేలు సాధనలో మందా కృష్ణ మాదిగ కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.బాబు, విహెచ్‌పిఎస్ నాయకులు వెంకట్రావు, గుడ్ హార్ట్ సోషల్ సర్వీస్ సభ్యులు వెంకటేశ్వర్లు, దుర్గాప్రసాద్, లీలాప్రసాద్, ఇశ్రాయేలు, వెంకటేష్ పాల్గొన్నారు.



ఘనంగా ఆరంజ్ డే

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక మోడరన్ స్టెల్లార్ స్కూల్‌లో శనివారం 'ఆరంజ్ కలర్ డే' నిర్వహించారు. చిన్నారులు అందరూ వివిధ రకాల ఆరంజ్ రంగు దుస్తులలో, ఐస్ క్రీమ్, గుమ్మడి పండు, చేప, ఆరంజ్ ఫ్రూట్, క్యారెట్ వేషధారణలతో సందడి చేశారు. బాల్స్, కేక్స్, చాక్‌లెట్స్, బిస్కెట్స్, టెడ్డీ బేర్స్, బెలూన్స్, క్యాప్స్ ఇలా అన్ని రకాల వస్తువులతో ఆడిపాడి అలరించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఒత్తిడితో కాకుండా, ఆడుతూ పాడుతూ ఎక్కువ విషయాలను చాలా తక్కువ సమయంలో సులభరీతిలో నేర్చుకోవటానికి అవకాశం ఉంటుందని మోడరన్ విద్యాసంస్థల డైరెక్టర్ చేబ్రోలు మహేష్ అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.ఫణికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిపి రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి - విజయపురిసౌత్



మాచర్ల మండలం అలుగురాజుపల్లిలో రూ.5 లక్షలతో సీసీ రోడ్లకు టిడిపి సీనియర్ నాయకులు గుండాల శ్రీనివాసరావు శనివారం శంకుస్థాపన చేశరు. ఎం.కొండలు, జి.చినశ్రీను, నాగేశ్వరరావు, హనుమంతు పాల్గొన్నారు.

నాపై విచారణ జరిపించండి

సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి లేఖ



ప్రజాశక్తి- మాచర్ల

అవినీతికి తావులేకుండా నిబద్ధతతో పనిచేస్తుంటే బురద చల్లుతారా అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిగిపించాలని సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌బాబు, టిడిపి రాష్ట్ర అధ్యక్షునికి లేఖ రాసినట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తనపై ఒక దినపత్రికలో వచ్చిన అవినీతి ఆరోపణల కథనంపై విచారణ జరిపి తాను దోషిగా తెలితే చర్యలు తీసుకోవాలని సిఎంను లేఖలో కోరినట్లు చెప్పారు. మేజర్ కాల్వలు ఐదేళ్లుగా మరమ్మతులకు నోచక చివరి భూములకు సాగునీరు అందడం లేదని, దీంతో అనుమతులు లేకున్నా రైతుల కోసం సొంత ఖర్చులతో యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయిస్తున్నామని చెప్పారు. నెలకు రూ.2 కోట్లు ఇస్తామని గ్రానైట్ మాఫియా ఆఫర్‌ను తిరస్కరించానని, ఏ లిక్కర్ షాపులోనూ తనకు వాటా లేదని అన్నారు. వ్యాపారుల వద్ద గాని, బదిలీల పేరుతో ఉద్యోగుల నుండి కానీ ఒక్క రూపాయి తీసుకోలేదన్నారు. ఆరోపణల వెనక ఎవరున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ పి.నరసింహారావు, నాయకులు కె.దుర్గారావు, కేశవరెడ్డి, వై.మల్లికార్జునరావు, ఎస్.యలమంద, కె.అనీల్‌కుమార్, కె.సైదయ్య పాల్గొన్నారు.

రైతులకు పట్టాలు, డ్రమ్ములు పంపిణీ

ప్రజాశక్తి- వెల్దుర్తి

ప్రకృతి వ్యవసాయంలో భాగంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 18 మంది రైతులకు ప్లాస్టిక్ పట్టలు, 200 లీటర్ల డ్రమ్ములలను ఎమ్మెల్యే జూలంకటి బ్రహ్మానందరెడ్డి శనివారం పంపిణీ చేశారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో జరిగిన కార్యక్రమంలో ఎపిఎం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రైతులకు సబ్సిడీపై పంటలను కాపాడుకునేందుకు వీటిని అందించామన్నారు.



ప్రాంగణ ఎంపికలలో వాగ్దేవి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బహుళ జాతి కంపెనీలు ఇన్ఫోటెక్, హెచ్.డి.బి, ఐసిసిఎస్, జిజె సొల్యూషన్స్ కంపెనీలు నరసరావుపేటలోని తమ కాలేజీలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో డిగ్రీ చివరి ఏడాది విద్యార్థులు 65 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని వాగ్దేవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్ శనివారం తెలిపారు. కళాశాల సెక్రటరీ - కరెస్పాండంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ విద్యార్థులకు ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా డిగ్రీ మొదటి ఏడాది నుండి వృత్తి విద్యా నైపుణ్యాలపై క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో శిక్షణిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఎంపికైన వారు డిగ్రీ చివరి ఏడాది పూర్తయిన అనంతరం ఉద్యోగాల్లో చేరతారని చెప్పారు. శిక్షణ అనంతరం రూ.2 లక్షల నుండి రూ.3.20 లక్షల వరకు వార్షిక వేతనం అందుకుంటారన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, సూదా సురేష్‌బాబు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్, అధ్యాపకులు అభినందించారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి : ఎంపిపి

ప్రజాశక్త - అమరావతి



పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపిపి ఎం.హనుమంతరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ టి.పార్వతి, ఇఒపిఆర్‌డి పద్మజతో కలిసి పంచాయతీ కార్యదర్శులతో శనివారం సమీక్షించారు. తాగునీటి క్లోరినేషన్ ప్రతిరోజు చేయించాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంక్ శుభ్రం చేయించాలని, వీధులను శుభ్రంగా ఉంచాలని, ప్రతిరోజు చెత్తను సేకరించాలని చెప్పారు. వీధిలైట్లు సక్రమంగా వెలిగేలా చూడాలన్నారు. ఇదిలా ఉండగా సపలు స్థానిక సమస్యలను పంచాయతీ కార్యదర్శులు ప్రస్తావించారు.

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థి

ప్రజాశక్తి-ఈపూరు



అచ్చంపేట గురుకుల పాఠశాలలో ఈనెల 25వ తేదీన జరిగిన రెజ్లింగ్ పోటీల్లో మండలంలోని ఎ.ముప్పాళ్లలోని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థి ఎన్.సత్యనారాయణ నాయక్ పల్నాడు జిల్లా తరపున పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకట్రావు శనివారం తెలిపారు. అనంతపురం జిల్లాలో రాష్ట్రస్థాయి జరిగే పోటీల్లో 74 కిలోల విభాగంలోసత్యనారాయణ నాయక్ పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థిని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, ఎం.దాసు, సిహెచ్ అరవింద్, కె.వంశీ అభినందించారు.



హుండీ లెక్కింపులో పాల్గొన్న సిబ్బంది

అమరేశ్వరాలయ హుండీల లెక్కింపు

ప్రజాశక్త - అమరావతి

స్థానిక అమరేశ్వరాలయంలో హుండీలను శనివారం లెక్కించారు. రూ.23 లక్షల 85 వేల 51 ఆదాయం సమకూరినట్లు దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి తెలిపారు. గత 3 నెలల 24 రోజుల కాలం పాటు భక్తులు సమర్పించిన ప్రధాన హుండీల ద్వారా రూ.21 లక్షల 88 వేల 190 ఆదాయం, అన్నదానం హుండీల ద్వారా రూ.లక్షా 96 వేల 861 వచ్చినట్లు తెలిపారు. హుండీలను పెదకూరపాడు గ్రూప్ దేవస్థానాల ఈవో ఇ.సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో లెక్కించారు.



శివనాగ మల్లేశ్వరరావుతో కేక్‌ను కట్ చేయిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

ఘనంగా మల్లి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగు యువత నాయకులు మన్నెం శివనాగమల్లేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సత్తెనపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ వద్ద జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. మన్నెం నాగమల్లేశ్వరావు (అబ్బురి మల్లి)తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు వై.రామస్వామి, ఎన్.శవరయ్య, డి.నాగేశ్వరరావు, సిహెచ్.శ్రీనివాసరావు, షేక్ పెదకరిముల్లా పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు : విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు బానిసలు అవడం బాధాకరమని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అన్నారు. యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అన్ని కళాశాలల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయా లని కలెక్టర్ సూచించారు. శనివారం స్థానిక భారతీయ విద్యాభవన్ బొమ్మిడాల శ్రీకృష్ణ మూర్తి ఆడిటోరియంలో కలెక్టర్ అధ్యక్షతన రెడ్‌క్రాస్ జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూత్ రెడ్‌క్రాస్ విభాగాల ఆధ్వర్యంలో కళాశాలలోని విద్యార్థులకు రక్తదానం, ప్రథమ చికిత్స శిక్షణ, డిజాస్టర్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ వంటి వాటితోపాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేవిధంగా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయాలని, చిన్న వయసులోనే మత్తుపదార్థాలకు అలవాటై వారి బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అన్ని కళాశాలలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని, రక్తదానం పట్ల ఉన్న అపోహలను తొలగించి , రోగులకు ఎల్లవేళలా రక్తనిధులు అందుబాటులో ఉంచే విధంగా తగుచర్యలు తీసుకోవాలన్నారు. కరోనా సమయంలో గుంటూరు రెడ్‌క్రాస్ వాలంటీర్లు చేసిన సేవలు మరువలేనివని, ఆసేవలను కొనసాగిస్తూ జాతీయస్థాయిలో గుంటూరు జిల్లా రెడ్‌క్రాస్‌ని అగ్రస్థానంలో ఉంచేందుకు రెడ్‌క్రాస్ గౌరవాధ్యక్షురాలుగా తన సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ ద్వారా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్న వివిధ కళాశాలలు, వివిధ పరిశ్రమల వారికి అవార్డులు అందజేశారు. వంద సార్లు రక్తదానం చేసిన ఉమామహేశ్వరరావును, విజయవాడ వరదలలో సేవలందించిన బెస్ట్ వాలంటీర్ ఖాజా శ్రీహరి, ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందించిన డాక్టర్ పావని ప్రియాంకను సత్కరించి మెమెంటో, ప్రశంసా పత్రాలు అందిం చారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా వైస్‌ఛైర్మన్ పి.రామచంద్రరాజు 2022-23, 2023-24 సంవత్సరాల వార్షిక నివేదికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో కోశాధికారి ఏ.రవిశ్రీనివాస్, కార్యదర్శి రఘు స్వర్ణ, సభ్యులు మట్టుపల్లి మోహన్, థామస్ సెబాస్టియన్, డాక్టర్ రమణ యశస్వి, డాక్టర్ రాఘవరావు పాల్గొన్నారు.



వాలంటీర్లను అభినందిస్తున్న కలెక్టర్ తదితరులు



కాంగ్రెస్‌లోకి చలివేంద్ర సురేష్

ప్రజాశక్తి - తుళ్లూరు

వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మండలం లోని వెలగపూడి గ్రామానికి చెందిన చలివేంద్ర సురేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ నేతృత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమక్షంలో శని వారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ, వైసిపి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని అన్నారు. కార్యక్రమంలో తుళ్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా రవిచంద్ర, అమరావతి నగర అధ్యక్షులు కొమ్మినేని సురేష్, మండల మాజీ అధ్యక్షులు అడుసుమల్లి శ్రీనివాస్, మైనారిటీ నాయకులు షేక్ బాషా పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామసభల్లో అధికంగా భూ సమస్యలు

ప్రజాశక్తి -పెదనందిపాడు

భూరీసర్వేలో రైతులకి ఎదురైన భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని మండల తహశీల్దార్ పి శంకర్ బాబు అన్నారు. మండల పరిధిలోని కొప్పరు రెవెపన్యూ గ్రామసభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రీ సర్వే సమస్యలపై రైతుల నుండి అర్జీలు స్వీకరించారు. 19 మంది రైతులు విస్తీర్ణ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

డిఇని కలిసిన అసోసియేషన్ సభ్యులు

ప్రజాశక్తి -పొన్నూరు

పొన్నూరు లోని పురపాలక సంఘానికి నూతనంగా వచ్చిన డిఇ పి వెంకయ్యను మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ అధ్యక్షుడు తిరుమల శెట్టి ఉమాశంకర్ ట్రెజరీ చిలకపాటి సింహాద్రి కార్యవర్గ సభ్యులు పోలిశెట్టి విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. వారు చేస్తున్న సేవలను డిఈకు వివరించారు ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని డిఇ వెంకయ్య హామీ ఇచ్చినట్టు తిరుమలశెట్టి తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యకర ఆహారం

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడి పొందవచ్చునని ఈ రకమైన ఆహారం వలన అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని మండల వ్యవసాయ అధికారి పి శిరీష అన్నారు. మండలంలోని గొడవర్రు గ్రామంలో శనివారం జరిగిన కార్యక్రమంలో రైతులకు సొంటిపాలు కషాయం తయారు చేసే విధానాన్ని చూపించారు. 200 గ్రాముల సొంటి లీటర్ పాలు రెండు లీటర్ల నీరు వలన ఎకరానికి సరిపోయే కషాయం తయారు చేసుకోవచ్చని సైంటిస్ట్ దిలీప్ కుమార్ తెలిపారు. ఈ కషాయం వరి మినప పంటలపై చీడపీడల ప్రభావం పడకుండా తెగుళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటుందన్నారు. కార్యక్రమంలో ఐ సి ఆర్ పి లక్ష్మీ దుర్గ మౌనిక పవన్ తదితరులు పాల్గొన్నారు.



సాంకేతిక విద్యామండలి నుండి అవార్డు అందుకున్న కళావతి

వివిఐటికి ఎక్స్‌లెన్స్ అవార్డ్

ప్రజాశక్తి - తెనాలి

న్యూఢిల్లీలోని అఖిల భారత సాంకేతిక విద్యామండలి కార్యలయంలో నిర్వహించిన భారత్ బ్లాక్ చెయిన్ యాత్ర గ్రాండ్ ఫినాలే 2024 కార్యక్రమంలో వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నంబూరు (వివిఐటి) ఆంధ్రప్రదేశ్ నుండి ఎకడమిక్ ఎక్సలెన్స్ 2024 పురస్కారాన్ని అందుకున్నట్లు కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యా సాగర్ శనివారం తెలిపారు. భారతదేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన విద్యావేత్తలు, విధాన రూపకర్తలు హాజరైన ఈ కార్యక్రమంలో ఏఐసిటీఈ చైర్మన్ ప్రొఫెసర్ టి.జి సీతారాం, ఏఐసిటీ ఈ చీఫ్ కోర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్, నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరమ్ చైర్మన్ ప్రొఫెసర్ అనీల్ సహస్రబుధే, బ్లాక్ చెయిన్ యాత్ర కన్వినర్ ఒరుగంటి అరవింద్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఆళ్ళ కళావతి ఈ పురస్కారం అందుకున్నట్లు తెలిపారు.

అంత్యక్రియలకు టిడిపి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన యాల్నాటి ఆనంద్ రావు (61) గత కొంతకాలంగా అనా రోగ్యానికి గురయ్యారు. శనివారం తెల్లవారు జామున, తీవ్ర అస్వస్థత ఏర్పడి, అనారోగ్యంతో మృతి చెందాడు. ఆనంద రావుకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఇటీవల తన తమ్ముడు యాల్నాటి ప్రకాశరావు కూడా అనారోగ్యం తో మృతి చెందటం, ఒకే కుటుంబం లో ఇద్దరు అన్నదమ్ములు చనిపోవటం ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమారా సుబ్బారావు ఆనందరావు మత దేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ. 10వేలు మట్టి ఖర్చుల నిమిత్తం మృతుడి కుటుంబానికి అంద చేశారు. కార్యక్రమం లో టి డి పి గ్రామ కార్యదర్శి బిరుదు గడ్డ రమేష్, కె.మహేష్ , కె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్టానికి కామధేనువు అమరావతి రాజధాని

ప్రజాశక్తి-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కామధేనువు అమరావతి అని మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు అన్నారు. శనివారం మంగళగిరిలోని ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అమరావతికి కేంద్ర ప్రభుత్వం రైలు మార్గాన్ని అనుమతులు మంజూరు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమరావతి రైల్వే నిర్మాణ పనులతో రాజధాని అత్యంత వేగంగా అభివృద్ధి చెందు తుందని ఆయన అన్నారు. అమరావతి రైలు మార్గం కోసం కేంద్ర ప్రభుత్వంతో అనుమతులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వంతో కీలకంగా వ్యవహరించిన జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సాధించిన విజయానికి తామెంతో గర్వపడుతున్నామని కొండలరావు అన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోండి

ప్రజాశక్తి -చేబ్రోలు

పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఎంఎల్ సి ఓట్ల నమోదు చేసుకోవాలని, మరియు పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని యుటిఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి. వెంకటేశ్వరరావు పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. శనివారం చేబ్రోలు లోని యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోకపోతే మన సమస్యలు పరిష్కారం కావు అని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కష్టపడే కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై గళం విప్పగలిగే శక్తి పీడిఎఫ్ అభ్యర్థులకు మాత్రమే ఉందని అన్నారు. అందుకోసం నిస్వార్థంగా పనిచేసే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకుంటే మన సమస్యలు పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుంది అని అన్నారు. పట్టభద్రులందరూ తక్షణమే ఓటు హక్కు వినియోగించుకునేందుకు నవంబర్ 6 లోపు పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు చేబ్రోలు లోని యుటిఎఫ్ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు. సమావేశంలో యుటిఎఫ్ మండల కార్యదర్శి పార్థసారథి, నాయకులు డి నాగేశ్వరరావు, రమణారావు, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ హనుమంతరావు అధ్యక్షులు మస్తాన్వలి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎస్పీలో ఓపెన్ హౌస్ కార్యక్రమం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలోని ఆరవ పట్టణంలో పోలీసు అమరవీరుల వారోత్సవాలు భాగంగా మంగళగిరిలోని ఆరవపటాలములు ఓపెన్ హౌస్ కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ ఆయుధాలు (తుపాకులు) గురించి స్కూల్ పిల్లలకు మరియు కాలేజీ పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ డి ఆశీర్వాదం, అసిస్టెంట్ కమాండెంట్లు కే వెంకటేశ్వర్లు, డి వెంకటేశ్వర్లు, పటాలము అధికారులు సిబ్బంది, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



వినతి పత్రం ఇస్తున్న జెట్టి బాలరాజు తదితరులు

ట్రూ అప్ ఛార్జీలు తగ్గించాలని వినతి

ప్రజాశక్తి - దుగ్గిరాల

పెరిగిన ధరలతో సతమత మవుతున్న ప్రజలపై ప్రభుత్వం ట్రూ అప్ చార్జీల పేరుతో అదనపు భారం వేసినదని పెంచిన చార్జీలు తగ్గించాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహసిల్దార్ ఐ సునీత కు అర్జిని ఇచ్చారు. నాయకులు కార్యదర్శి జెట్టి బాలరాజు మాట్లాడుతూ న్నికల ముందు చేసిన వాగ్దానాలను కూటమి ప్రభుత్వం విస్మరించినదని పెంచిన ధరలు తగ్గించాలని కోరారు. సూపర్ సిక్స్ అమలు జరపాలన్నారు. కార్యక్రమంలో వై బ్రహ్మేశ్వర రావు సిహెచ్ పోతురాజు బి అమ్మిరెడ్డి సిపిఐ పార్టీకి చెందిన యార్లగడ్డ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి అధిక ప్రాధాన్యమివ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో తాగునీటి సరఫరాకు ఇంజినీరింగ్ అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఎక్కడైనా సాంకేతిక సమస్యల వలన పైప్‌లైన్ ద్వారా నీటిని సరఫరా చేయలేని సమయాల్లో యుద్దప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, ఆయా ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం కమిషనర్ ఎస్‌విఎన్.కాలనీ, హౌసింగ్‌బోర్డు బ్రాడీపేట ప్రాంతాల్లో పర్యటించారు. ఎస్.వి.ఎన్.కాలనీలో గత కొన్ని రోజులుగా తాగునీటి సరఫరా సక్రమంగా జరగట్లేదని స్థానికుల ఫిర్యాదు మేరకు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హెచ్.ఎల్.ఆర్.లో మోటార్ల మరమ్మతు వలన సరఫరాలో సమస్య ఏర్పడిందని తెలియచేయగా వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతగా పరిగణలోకి తీసుకోవాలని, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. బ్రాడీపేటలోని మున్సిపల్ పార్క్, వాకింగ్ ట్రాక్‌ని పరిశీలించి, పార్క్‌లో ముఖ్యమైన అభివృద్ధి పనులు జిఎంసి చేపట్టిందని, సాదారణ నిర్వహణను స్థానిక వాకర్స్ అసోసియేషన్ భాధ్యత తీసుకోవాలని సూచించారు. పర్యటనలో కార్పొరేటర్లు వి.శ్రీరామ్‌ప్రసాద్, సుబ్బారెడ్డి, రోషన్, ఎస్.ఈ. నాగమల్లేశ్వరరావు, ఈఈ సుందర్రామిరెడ్డి, ఎంహెచ్‌ఓ డాక్టర్ రవిబాబు, రామారావు పాల్గొన్నారు.

డ్వాక్రా గ్రూపుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో వార్డు సచివాలయాల వారీగా నూతన స్వయం సహాయక గ్రూప్‌ల ఏర్పాటుకు మెప్మా సిఎంఎం, సిఓలు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో మెప్మా(ఉపా సెల్), పరిపాలన, లీగల్ సెల్ విభాగాల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నూతన గ్రూపుల ఏర్పాటుపై ప్రతి శనివారం జరిగే సమీక్షలో చర్చిస్తామని, కావున సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోని హిజ్రాలతో ప్రత్యేకంగా స్వయం సహాయక గ్రూప్‌లను ఏర్పాటు చేయాలన్నారు. పిఎం స్వానిధిలో పెండింగ్ రుణాలు నవంబర్ 15లోపు లబ్దిదారులకు అందేలా బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని, పిఎం విశ్వకర్మకు అందిన దరఖాస్తులను వార్డు వెల్ఫేర్ కార్యదర్శులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిల్లా పరిశ్రమల శాఖకు అందించాలన్నారు. ప్రతి నెల తూర్పు నియోజకవర్గంలో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం, పశ్చిమ నియోజకవర్గంలో ఎన్‌టిఆర్ మున్సిపల్ స్టేడియంలో మెప్మా బజార్లు ఏర్పాటు చేయాలన్నారు.

మెప్మా బజార్‌ను ప్రారంభించిన అడిషనల్ కమిషనర్

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని కృష్ణుడు గుడి వద్ద శనివారం డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన మెప్మా బజార్ను అడిషనల్ కమిషనర్ కే శకుంతల ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదరిక నిర్మూలన ధ్యేయంగా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి, వారు తయారు చేసిన, పండించిన ఆహార పదార్థాలను, వస్తువులను మార్కెట్ సౌకర్యం కల్పించటమే ప్రభుత్వ చేయమని చెప్పారు. మహిళలు ఆర్థిక స్వయం పోషకత్వం సాధించడం ఇటువంటి బజార్లు ఉపయోగపడతాయని తెలిపారు. మహిళలకు బ్యాంకుల ద్వారా అతి తక్కువ వడ్డీలకు రుణాలు ఇప్పించి, పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని, జీవితంలో ఉన్నతంగా రాణించే విధంగా కషి చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేనివెంకటరావు, ఎం పుల్లారెడ్డి, కే విజయ్ కుమార్, నవీన్, రాజు, పి శ్రీనివాసరావు, సలాం, టీ సాంబశివరావు, హరికష్ణ, పలువురు స్వయం సహాయక గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలోని గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ ఆధ్వర్యంలో ఇటీవల వరదల్లో నష్టపోయిన బాధితులకు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. 10 కేజీల బియ్యం, కందిపప్పు, గోధుమపిండి, పంచదార కేజీ చొప్పున, కారం, పసుపు, సబ్బులు పంపిణీ చేశారు. గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్ ఉదయ, ప్రాజెక్టు డైరెక్టర్ చాలిస్, మనిషా, రూబీ, వసుంధర, పోతురాజు, కార్తీక్, నాగమణి, జయలక్ష్మి, సుకన్య, నాగలక్ష్మి, ప్రియ, ప్రతి తదితరులు పాల్గొన్నారు.

జిఎంసికి జాతీయ అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

చిరు వ్యాపారులకు పిఎం స్వానిధి రుణాల అందించడంలో మెరుగైన ప్రగతి చూపిన గుంటూరు నగరపాలక సంస్థ జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక అయ్యిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. పిఎంస్వానిధి ద్వారా నగరంలో 24,197 అప్లికేషన్లకుగాను, బ్యాంకుల ద్వారా 21,594 మంది చిరు వ్యాపారులకు రుణాలు అందించామన్నారు. తద్వారా రాష్ట్రంలోని కార్పొరేషన్లలో జిఎంసి తొలి స్థానంలో నిలిచిందని తెలిపారు. ఈనెల 29న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే అభినందన కార్యక్రమంలో జిఎంసి అవార్డ్‌ను అందుకుంటుందని తెలిపారు.

సాంకేతికతతో వాతావరణ మార్పుల నియంత్రణ

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న డాక్టర్ ప్రసాదరావు

భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరికీ అందు బాటులోకి తీసుకు రావడం ద్వారా వాతావరణ మార్పులను సమర్థవంతంగా నియంత్రించవచ్చని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ డాక్టర్ పి.ప్రసాదరావు అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ లా డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'బ్రిడ్జింగ్ ద గ్యాప్, లీగల్ అండ్ టెక్నికల్ అప్రోచెస్ టు క్లైమెట్ చేంజ్' అనే అంశంపై రెండవ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌ను శనివారం నిర్వహించారు. ఈ సంరద్భంగా డాక్టర్ ప్రసాదరావు మాట్లాడుతూ చట్టబద్ధ చర్యలు సాంకేతిక పరిష్కారాలకు సరైన మార్గాన్ని ఏర్పరుస్తాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా వాతా వరణ మార్పులు ఇప్పుడు ఒక ప్రధాన సమస్యగా మారిందని,ఈ మార్పులు మన దేశంలో విపత్తు లను సృష్టిస్తోందన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి చట్టబద్ధతతో కూడిన సాంకేతిక పరిష్కా రాలను అనుసంధానం చేయడం చాలా ముఖ్యమన్నారు. దేశంలో 'జాతీయ వాతావరణ మార్పుల కార్యాచరణ ప్రణాళిక (ఎన్‌ఏపీసీసీ)' ప్రకారం పరిరక్షణ చట్టాలు, పర్యావరణ మార్గదర్శకాలు, శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించడానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఫారెస్ట్ కమిటీ మెంబర్, ఇంగ్లాండ్ అండ్ వేల్స్ సుప్రీంకోర్ట్ సోలిసిటర్ రమేష్ బి.విశ్వనాథ్ మాట్లాడుతూ క్లీన్ ఎనర్జీ టెక్నాలజీ, స్మార్ట్ అగ్రికల్చర్, కార్బన్ క్యాప్చర్ టెక్నాలజీ వంటి సాంకేతికతలు మంచి వాతావరణానికి అనుకూలంగా ఉంటాయన్నారు. సౌర, వాయు, బయోమాస్ ఆధారిత శక్తులను ఉపయోగించడం వలన ఫాసిల్ ఇంధనాల వినియోగం తగ్గి కాలుష్యం తగ్గుతుందన్నారు. ఆన్‌లైన్‌లో ముఖ్యఅతిథిగా సుప్రీంకోర్టు మాజీ జస్టిస్, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మాజీ చైర్‌పర్సన్ జస్టిస్ స్వతంత్రకుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో విజ్ఞాన్ యూని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

చలపతిలో ఘనంగా టెక్నికల్ ఫెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్, తదితరులు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో శనివారం జాతీయస్థాయి కన్‌ఫ్లూయన్స్ టెక్నికల్ సింపోజియం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యం.చంద్రశేఖర్ మాట్లా డుతూ విద్యార్థులు మొదటి సంవత్సరం నుండే టెక్నికల్ స్కిల్స్‌ను పెంపొందించు కోవాలని, తద్వారా భవిష్యత్‌లో మంచి ఉద్యోగాలు సాధించవ చ్చన్నారు. ఈ టెక్నికల్ ఫెస్ట్‌లో కోడ్‌క్రాఫ్ట్ ఛాలెంజ్, ఇన్నో వేషన్ షోకేజ్, మైండ్‌బైట్స్, టెక్నోస్ట్రోమ్, మైమ్‌కోడర్ తదితర పోటీలు నిర్వహించారు. కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు మొదటి సంవత్సరం నుండే మంచి నైపుణ్యాలు పెంపొందిస్తున్నామని, సాఫ్ట్‌వేర్ పరిశ్రమలకు కావాల్సిన విధంగా నైపుణ్యాలు కలిగిన అనేక కోర్సులను విద్యార్థులకు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ ఎ.బాలాజీ, బేసిక్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎ.రాధాకృష్ణ మూర్తి, అకడమిక్ డీన్ జె.లక్ష్మీనారాయణ ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు, ప్రశంసాపత్రాలు అందజేశారు.



అధ్యాపక, సిబ్బందితో ఎమ్మెల్యే రామాంజనేయులు, ఛైర్మన్ మలినేని పెరుమాళ్లు

ఘనంగా మలినేని కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

పుల్లడిగుంటలోని మల్లినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాల 15 వసంతాలు అయిన సందర్భముగా శనివారం నిర్వహించిన వేడులకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి. రామాంజనేయులు పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ విద్యార్థులకు ఉత్తమ సాంకేతిక విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న మల్లినేని విద్యా సంస్థలను అభినందిచారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు దేశ, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందుతున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు.కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు మాట్లాడుతూ విద్యారంగంలో ఎంతో దూరదష్టితో సాంకేతిక మహిళా చైతన్య కోసం 2008 సంవత్సరంలో ఏర్పాటు చేసిన ఈ కళాశాల నేటికి 15 వసంతాలు పూర్తి చేసుకుందని చెప్పారు. ఈప్రయాణంలో మా కళాశాల ఎన్‌బిఎ, నాక్ ఎప్లస్ గుర్తింపును, స్వయం ప్రతిపత్తి కలిగిన విద్యా సంస్థగా ఎదిగిందన్నారు. మా విద్యార్థులు ప్రముఖ ఐటీ బహుళ జాతి కంపెనీలలో మంచిస్థానంలో ఉండడం గర్వకారణం అన్నారు. సంస్థ అభివృద్ధికి సహకరించి, అధ్యాపకులు, సిబ్బందిని కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ప్రముఖ సినీ గాయకుడు శ్రీరామచంద్ర ప్రత్యక్ష సంగీత విభావరి అలరింప చేసింది.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు, డైరెక్టర్ డాక్టర్ దేవిరెడ్డి శ్రీనివాస్‌కుమార్, డీన్‌లు ప్రొఫెసర్ జె.కిషోర్‌బాబు, ప్రొఫెసర్ పోపూరి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వీక్షణం

ఆశ నిరాశల మధ్య కూటమి నేతలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా తమకు ఆశించిన స్థాయిలో ప్రాధాన్యత దక్కడం లేదని ఉమ్మడి జిల్లాకు చెందిన సీనియర్ నేతలు అసంతృప్తిగా ఉన్నారు. పల్నాడు జిల్లాకు మంత్రి పదవి దక్కకపోవడంతో సీనియర్ నేతలంతా వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నారు. ప్రధానంగా ముఖ్య నాయకులు, ద్వితీయశ్రేణి నేతలు ప్రభుత్వంలో తమకు ఎదో ఒక ప్రాధాన్యత కలిగిన పదవి కావాలని ఆశిస్తున్నారు. కానీ ఇప్పటి వరకు నాయకలకు చెప్పుకోదగ్గ అవకాశాలు దక్కలేదు. గతంలో కార్పొరేషన్ చైర్మన్ పదవి చేసిన వారికి ఈసారి డైరక్టర్ పోస్టు ఇచ్చి సరిపెడుతున్నారు. అలాగే ఎంపి, లేదా ఎమ్మెల్యే టిక్కెట్లు ఆశించిన వారికి కూడా కార్పొరేషన్‌లో డైరక్టరు పదవి ఇచ్చి సర్దుకో మంటున్నారు. నామినేటెడ్ పోస్టులపై ఆశలు పెట్టుకున్న వారికి ఇంత వరకు గ్యారంటీ లేకుండా పోయింది. మొదటి జాబితాలో ముగ్గురికి అవకాశం దక్కింది. పద్మశాలియ సంఘం కార్పొరేషన్ నందం అబద్దయ్య, లిడ్ క్యాపు చైర్మన్‌గా పిల్లి మాణిక్యారావు అవకాశం కల్పించారు. మాజీ మంత్రి అలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు కృష్ణా , గుంటూరు జిల్లాల పట్ట భద్రుల నియోజకవర్గానికి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు చేశారు. గత ఎన్నికల్లో తెనాలి నుంచి పోటీ చేసే అవకాశం లేకపోవడంతో రాజేంద్ర ప్రసాద్‌కు ఎట్టకేలకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేశారు. అలాగే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు, టిడిపి నాయకులు కుర్రా అప్పారావు పేర్లను పరిశీలిస్తున్నట్టు తెలిసింది. నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు, వినుకొండ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు మక్కెన పేరు సిఫార్సు చేయగా ఇతర నాయకులు కుర్రా అప్పారావుకు అవకాశం ఇవ్వాలని పట్టుపడుతున్నారు. అలాగే గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్ పదవికి గుంటుపల్లి వెంకటేశ్వరావు పేరును ఎమ్మెల్యే బి.రామాంజనేయులు సిఫార్సు చేస్తుండగా మాజీ కార్పొరేటర్ ముత్తినేని రాజేష్‌కు ఇవ్వాలని ఎమ్మెల్యే గల్లా మాధవి పట్టుపడుతున్నట్టు సమాచారం. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాత్రం టిడిపి నాయకులు ఉగ్గిరాల సీతారామయ్యకు యార్డుచైర్మన్‌గా నియమించాలని చంద్రబాబును కోరినట్టు తెలిసింది. మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తికి టిడిపి బోర్డు చైర్మన్ ఆశించగా ఆయనకు వచ్చే ఏడాది ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని చెప్పినట్టు తెలిసింది. టిడిపి సీనియర్ నాయకులు కొమ్మాలపాటి శ్రీధర్, డేగల ప్రభాకర్, జనసేన నాయకులు బోనబోయిన శ్రీనివాసయాదవ్ ఎమ్మెల్సీ పదవిని ఆశిసున్నారు. కొమ్మాలపాటికి ఎమ్మెల్సీగా ఎంపిక చేస్తామని చంద్రబాబు ఎన్నికల ప్రచారంలోనే బహిరంగంగా ప్రకటించారు. మన్నవ మోహన కృష్ణ, తాళ్ల వెంకటేష్ యాదవ్, కోవెలమూడి రవీంద్ర, ఉయ్యూరు శ్రీనివాస్, సిరివరపు శ్రీధర్, బుచ్చిరాం ప్రసాద్, తాడిశెట్టి మురళీ తదితరులు రాష్ట్ర స్థాయి పోస్టులు ఆశిస్తున్నారు. గత ఎన్నికల్లో పార్టీ కోసం నిస్వార్ధంగా పనిచేసిన వారికి అవకాశం ఇవ్వాలని టిడిపి అధినేత చంద్రబాబు యోచిస్తున్నారు. అలాగే జనసేన, బిజెపి నుంచి కూడా పలువురు నాయకులు పదవులు ఆశిస్తున్నారు. బిజెపి నుంచి వల్లూరు జయప్రకాష్, పాతూరి నాగభూషణం, జనసేన నుంచి గాదె వెంకటేశ్వరరావు, పాకలపాటి రమాదేవి, గాయబ్ కమల్ నామినేటెడ్ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. రాష్ట్ర స్థాయిలో మూడు పార్టీల నుంచి నేతలను ఎంపిక చేయడం తప్ప జిల్లా స్థాయిలో కూటమి నాయకులు ఇప్పటి వరకు ఎన్నికలలో గెలిచిన తరువాత సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి చర్చలు జరపలేదని కూటమి నాయకుల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది.

(ఎ.వి.డి.శర్మ)

జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థిని

ప్రజాశక్తి-గుంటూరు



సూర్యను అభినందిస్తున్న హెచ్‌ఎం, పీడీ

స్థానిక పాతబస్టాండ్ వద్ద గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈనెల 23 నుండి 25 వరకు నంద్యాలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో పాల్గొని, జాతీయస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసుంధరాదేవి తెలిపారు. తమ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని వి.సూర్య రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ చూపి, త్వరలో జమ్మూ కాశ్మీర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలలో అర్హత సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా శనివారం విద్యార్థినిని పాఠశాల హెచ్‌ఎం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో ఉంటారని, క్రీడలలో ప్రోత్సహించడం ద్వారా వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయడమేనని అన్నారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శాంతి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ ఎం. రవి అభినందనలు తెలిపారు.

యువ కెరటాలు

అబ్బురపరిచే విన్యాసాలు

వర్సిటీలో ఘనంగా ముగిసిన యువజన ఉత్సవాలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా మూడు రోజులుగా జరుగుతున్న అంతర్ కళాశాలల యువజన ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. చివరి రోజు నిర్వహించిన ప్రదర్శనలో ఫోక్ డాన్స్ ట్రైబల్ డాన్స్‌లో విద్యార్థులు చేసిన డాన్సులు అలరించాయి విచిత్ర వేషధారణలతో ఇచ్చిన ప్రదర్శనలు ఆడియన్స్ నుంచి అభినందనలు అందుకున్నాయి. స్కిట్‌కు తగ్గినట్టుగా వేషధారణ వేషధారణకు తగినట్టుగా హావభావాలు తగినట్లుగా ప్రదర్శనలు అనిపించేలా ఉన్నాయి. పాఠ్య పుస్తకాలను వదిలి మూడు రోజులు చేసిన సందడి అంతా ఇంతా కాదు. ప్రదర్శన చేసేవారు కొందరైతే వారిని ఉత్సాహపరిచేందుకు ఆడియన్స్ రూపంలో సహచర విద్యార్థులు చేస్తున్న సందడి మరింత ఊపునందించేలా యువ దినోత్సవాలు జరిగాయి. రంగోలి స్మార్ట్ ఫోటోగ్రఫీ కార్ట్ బోనింగ్‌లలో ప్రదర్శనలు ఇచ్చారు. పోటీలను అహ్లాదకర వాతావరణంలో విశాలమైన క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్ మురళీమోహన్‌కు ఆయా కళాశాలల యాజమాన్యాలు ధన్యవాదాలు తెలిపాయి. మూడు రోజులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులకు కల్పించిన వసతులు సౌకర్యాలు పట్ల వారు సంతోషం వ్యక్తం చేసి యూనివర్సిటీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు.





















